





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 231 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 27 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 231 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 27 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



## అప్పటిలా కాదు... ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

- వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో జగన్ వ్యాఖ్యలు
- గతంలో తనను 16 నెలల జైల్లో ఉంచారని వెల్లడి
- ప్రజలే అండగా నిలిచారని స్పష్టీకరణ
- ఇప్పుడు కూడా ప్రజలే తీవ్రంగా స్పందిస్తారని ఆశాభావం



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా, ఇబ్బందులకు గురి చేసినా తాను కానీ, పార్టీ శ్రేణులు కానీ భయపడే ప్రసక్తి లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో తనను అన్యాయంగా 16 నెలల పాటు జైలులో ఉంచారని, పార్టీని నడపలేని పరిస్థితులు కల్పించినా ప్రజలు తనను, పార్టీని ఆదరించారని ఆయన గుర్తు చేసుకున్నారు. పీఏసీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ, "నాడు నన్ను 16 నెలలు జైలులో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారు. అయినా ప్రజలు ఆశీర్వదించారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. వాళ్లు ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారు. నన్ను మరోసారి జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు" అని అన్నారు.
గతంలో అక్రమాస్తుల కేసులో తనను అన్యాయంగా ఇరికించి జైలుకు పంపినా, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి అఖండ విజయాన్ని అందించారని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, ఇప్పుడు కూడా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా,
ఎన్ని కేసులు బనాయించినా ప్రజల మద్దతు తమకే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జగన్ ఈ సమావేశం ద్వారా సంకేతాలు పంపారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగి, అది అంతిమంగా తమ పార్టీకే లాభిస్తుందని అభిప్రాయపడ్డారు.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్.. 38 మంది నక్సలైట్లు మృతి!



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ–చత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ధర్మ తాళ్లగుడెం పరిధిలోని కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు సమాచారం. గతవారం రోజులుగా కర్రెగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాలు ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. సుమారు 5,500 మందితో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్‌పీఎఫ్, ఎస్‌టీఎఫ్ సైనికులు భారీ కూంబింగ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఈరోజు జరిగిన ఎదురు కాల్పుల్లో సుమారు 38 మంది నక్సలైట్లు మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య ఇంకా భారీగా పెరిగే అవకాశం

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ స్కాం కేసు: సజ్జల శ్రీధర్ రెడ్డికి రిమాండ్

- ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో సిట్ దూకుడు
- మొన్న ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్ట్
- నిన్న విజయవాడలో ఏసీబీ కోర్టులో హాజరు
- మే 6 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించిన న్యాయమూర్తి



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మే 6వ తేదీ వరకు రిమాండ్ విధించింది. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అతడిని విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో ఆరో నిందితుడిగా (ఏ6) ఉన్న శ్రీధర్‌రెడ్డిని సిట్ అధికారులు నిన్న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని విజయవాడకు తరలించి, నేడు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి, శ్రీధర్‌రెడ్డికి మే 6 వరకు జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం కుంభకోణానికి సంబంధించి జరిగిన కుట్రలో శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు ఆరోపిస్తున్నారు.

వివరాలు 2లో..

## ఏం జరిగినా ఎదుర్కొంటాం: పహల్గాం ఉగ్రదాడిపై నోరు విప్పిన పాక్ ప్రధాని



పెన్ పవర్ డెస్క్: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూఢిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు.ఖైబర్

వివరాలు 2లో..

## జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం



- జీవీఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీధర్‌పై కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయం
- 74 మంది సభ్యుల మద్దతుతో తీర్మానం నెగ్గినట్లు కార్పొరేటర్ల వెల్లడి
- శ్రీధర్ అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారని కూటమి కార్పొరేటర్ల ఆరోపణ!
- నాలుగేళ్లుగా కనీస వసతులు (వీధి దీపాలు, నీళ్లు) కల్పించలేదని విమర్శ
- విశాఖను అభివృద్ధి పథంలో నడిపిస్తామని కూటమి సభ్యుల ధీమా

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో అందాల పోటీలు.. నందిని గుప్తాకు స్వాగతం పలికిన పొన్నం ప్రభాకర్, స్మితా సబర్వాల్

- ఫెమినా మిస్ ఇండియా 2023 నందిని గుప్తా హైదరాబాద్‌కు రాక
- మిస్ వరల్డ్ 2025 పోటీల ప్రచారంలో భాగంగా పర్యటన
- బేగంపేట టూరిజం ప్లాజాలో మంత్రి పొన్నం, స్మితా సబర్వాల్ స్వాగతం
- మే 7 నుంచి 31 వరకు తెలంగాణలో 72వ మిస్ వరల్డ్ పోటీలు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 72వ మిస్ వరల్డ్ 2025 అందాల పోటీల ప్రచారంలో భాగంగా 'ఫెమినా మిస్ ఇండియా 2023' విజేత నందిని గుప్తా శనివారం హైదరాబాద్ నగరానికి విచ్చేశారు. బేగంపేటలోని టూరిజం ప్లాజాలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్,

వివరాలు 2లో..



## స్టూడెంట్ వీసాపై వెళ్లి.. ఉగ్రవాదిగా మారి

- జమ్ము నుంచి పాకిస్తాన్ వెళ్లిన ఆదిల్ అహ్మద్ థోకర్
- పహెల్గాం ఉగ్రదాడిలో కీలక నిందితుడు
- స్వస్థలం అనంత్ నాగ్ జిల్లా గుర్రె గ్రామం
- 2024లో పూంచ్ సెక్టార్ నుంచి దొంగ చాటున టెర్రరిస్టుల టీమ్ తో రీ ఎంట్రీ



పెన్ పవర్ డెస్క్: పహెల్గాం ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి నిందితుల్లో ఒకరైన ఆదిల్ అహ్మద్ థోకర్ 2018లో పాకిస్తాన్‌కు స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆరు సంవత్సరాల తర్వాత ముగ్గురు నుండి నలుగురు ఉగ్రవాదులతో తిరిగి వచ్చాడని నిఘా వర్గాలు తెలిపాయి. జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని బిజ్‌బెహారాలోని గుర్రే గ్రామానికి చెందిన ఆదిల్ అహ్మద్ థోకర్, పహల్గామ్‌లోని బైసరన్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి వ్యూహం పన్నిన వారిలో ఒకడు. నిఘా అధికారుల ప్రకారం, థోకర్ భారత్

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు... ఇంటర్నేషనల్

- ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లు కాదు.. రూ.10 వేల కోట్లకు పైనే అన్న ఎమ్మెల్యే
- అధికారిక సేల్ తగ్గించి అక్రమంగా అమ్మేసి వేల కోట్లు దోచేశారని ఆరోపణ
- అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వివరాలు 2లో..



## పోప్ ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి.. అంత్యక్రియలకు హాజరైన భారత రాష్ట్రపతి ముర్ము, ప్రపంచ నేతలు

- పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో ఘనంగా నిర్వహణ
- 2.5 లక్షల మందికి పైగా సామాన్య ప్రజలు, 100కు పైగా దేశాల ప్రతినిధులు హాజరు
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో భారత బృందం నివాళి
- ప్రపంచ శాంతి కోసం పోప్ నిరంతరం పాటుపడ్డారన్న కార్డినల్ రే
- పోప్ కోరిక మేరకు వాటికన్ వెలుపల రోమ్‌లోని బేసిలికాలో ఖననం పూర్తి

పెన్ పవర్ డెస్క్:రోమన్ క్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం అత్యంత భక్తిశ్ర ద్ధలతో, వేలాది మంది అశ్రునయనాల మధ్య జరిగా యి. ఈ కార్యక్రమానికి సుమారు 2.5 లక్షల

వివరాలు 2లో..



## ఫిట్జీపై ఈడీ కొరడా... డైరెక్టర్ ఇంట్లో రూ. 4.89 కోట్ల విలువైన బంగారం సీజ్


- ఫిట్జీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్, కార్యాలయాల్లో ఈడీ విస్తృత సోదాలు
- రూ. 4.89 కోట్ల విలువైన నగలు, రూ. 10 లక్షల నగదు స్వాధీనం
- విద్యార్థుల నుంచి రూ. 206 కోట్లు వసూలు చేసి మోసం చేశారనే ఆరోపణలు
- నిధుల మళ్లింపు, 32 కేంద్రాల మూసివేతతో 14,411 మంది విద్యార్థులు ప్రభావితం
- పీఎంఎల్ఏ కింద కేసు నమోదు చేసి ఈడీ దర్యాప్తు ముమ్మరం




పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా పలు కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న ఫిట్జీ సంస్థలో భారీ ఆర్థిక మోసం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి

వివరాలు 2లో..

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మరో పథకం ప్రారంభించాం



పెన్ పవర్ డెస్క్:ఏపీలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించారు. దీనిపై సీఎం చంద్రబాబు ఎక్స్ లో స్పందించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా మత్స్యకారులకు వేట విరామ కాలంలో అందించే ఆర్థిక సాయాన్ని పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గతంలో రూ.10 వేలుగా ఉన్న ఈ సహాయాన్ని రూ. 20 వేలకు పెంచామని, ఈ పథకం కింద నేడు 1,29,178 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. 258.35 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. వేట నిషేధ సమయంలో ఆదాయం లేక మత్స్యకారులు పడే ఇబ్బందులను తాను ప్రత్యక్షంగా చూశానని, వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొనే ఈ సాయాన్ని రెట్టింపు చేయాలని నిర్ణయించినట్లు చంద్రబాబు తెలిపారు. కష్టపడి పనిచేసే స్వభావం ఉన్నవారికి అండగా నిలవడం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ పథకం ప్రారంభం సందర్భంగా తాను శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలోని బుడగట్లపాలెం గ్రామాన్ని సందర్శించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

వివరాలు 2లో..

- మత్స్యకారుల సేవలో పథకం ప్రారంభించిన కూటమి ప్రభుత్వం
- శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం గ్రామంలో చంద్రబాబు పర్యటన
- మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న వైనం

## ఎడిటర్ వ్యూ

# "గేరు" మార్చనున్నారా?

**కేసీఆర్ చేయబోయే కీలక ప్రకటన అదేనటగా.. అంతటా ఉత్కంఠ**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం మాట్లాడనున్నారు? బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు వరంగల్ లో జరగనున్నాయి. ఈ సభకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఐదు లక్షలకు మందికి పైగా ప్రజలు హాజరయ్యే అవకాశముందని చెబుతున్నారు. చాలా రోజుల తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సమావేశంలో కీలక ప్రసంగం చేయనున్నారు. అయితే ఆయన కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేయడం మామూలే. ఎందుకంటే రెండు పార్టీలను తెలంగాణ ప్రజలు తిరస్కరించాలని ఈ వేదికగా పిలుపు నివ్వనున్నారు. అదే సమయంలో పార్టీ పరంగా కీలక నిర్ణయం ప్రకటించే అవకాశముందని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నేటికీ కేసీఆర్ ను అభిమానించే వాళ్లు లక్షల్లో ఉన్నారు. ఆయన వల్లనే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని భావించే వారు అనేక మంది ఉన్నారు.

**తెచ్చింది కేసీఆర్ అని...**

ఎవరు అవునన్నా కాదన్నా కేసీఆర్ అంటే రాజకీయాల్లో ఒక బ్రాండ్. ఆయన కేవలం తన మాటలతోనే తెలంగాణ రాష్ట్రాన్ని వచ్చేట్లు చేయడంలో ప్రధాన పాత్రపోషించారన్నది కూడా వాస్తవం. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ తెచ్చింది ఎవరు అంటే? మాత్రం అందరి వేళ్లు గులాబీ బాస్ వైపు చూపతాయి. అందుకే కేసీఆర్ కు రాజకీయాల్లో ఒక ప్రత్యేకత ఉంది. 2001లో బీఆర్ఎస్ పార్టీని స్థాపించినా ఎన్నో కష్టాలు, ఎదురుదెబ్బలు తగిలినా కూడా చలించకుండా ముందుకు సాగారు. నేతలు పార్టీని వీడివెళ్లడంతో పాటు పదేళ్ల పాటు అధికారంలోకి రాలేకపోవడంతో ఉప ఎన్నికలకు వెళ్లి సత్తా చాటారు. 2014 నుంచి వరసగా పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చారు. అదే సమయంలో రాష్ట్రాన్ని విద్యుత్తు పరంగా ముందు వరసలో నిలిపారనడంలో ఎలాంటి సందేహం లేదు.

**పదేళ్ల పాలనలో...**

అయితే కేసీఆర్ పదేళ్ల పాలన కొందరికి ఇబ్బందిగా మారింది. కేవలం ఆయన ప్రగతి భవన్ కే పరిమితమవ్వడంతో పాటు కుటుంబ సభ్యుల జోక్యం, నియంతలలా వ్యవహరించడం, ఆందోళనలకు కూడా అవకాశమివ్వకపోవడం ఒకింత మైనస్ గా మారాయి. తెలంగాణ ప్రజలు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వారికి కనీసం ఆందోళన తెలిపే స్వేచ్ఛ కూడా లేకుండా చేయడం జనాలను గులాబీ పార్టీ దూరమయింది. మరోవైపు తమ ఇంటిపార్టీగా భావించిన టీఆర్ఎస్ ను 2023 ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ గా మార్చడం కూడా ప్రజలు స్వాగతించలేకపోయారు. తెలంగాణ పార్టీ కాదని, వేరే ప్రయోజనాలను ఆశించి దీనినివిస్తరించారన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా నెలకొంది. దీంతో పాటు ఒక్కసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశమివ్వాలని కూడా ప్రజల్లో కలిగిన ఆలోచనతో బీఆర్ఎస్ ఓటమి పాలయింది.

**వరంగల్ వేదికగా...**

ఫలితంగా మొన్నటి ఎన్నికల్లో అధికారానికి దూరమయింది. అదే సమయంలో పార్లమెంటు ఎన్నికల సమయానికి కూడా అది పుంజుకోలేకపోయింది. ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. దీంతో ఇక ఈ వరంగల్ సభ నుంచి బీఆర్ఎస్ ను తిరిగి టీఆర్ఎస్ గా కేసీఆర్ మారుస్తారని, ప్రజలు కోరుకుంటున్నదదే కావడంతో పాటు తాను కూడా ఇక నేలవిడిచి సాము చేయకూడదని ఆయన నిర్ణయించుకున్నట్లు ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. ప్రసంగాలతో నే కాదు.. ఇక చేతల్లోనూ చూపించాలని కేసీఆర్ డిసైడ్ అయ్యారని సమాచారం. అందుకే బీఆర్ఎస్ పార్టీని తిరిగి టీఆర్ఎస్ గా మార్చడం ఒక కీలక ప్రకటన ఈ సభ ద్వారా చేస్తారని తెలిసింది. మొత్తం మీద కేసీఆర్ రేపు మాట్లడే అవకాశముందని అంటున్నారు. అదే సమయంలో పార్టీలో కూడా సమూల ప్రక్షాళనతేవడంతో పాటు అన్ని వర్గాలకు స్థానం కల్పించేలా నిర్ణయం తీసుకోనున్నారు

## ఏం జరిగినా ఎదుర్కొంటాం: పహల్గాం ఉగ్రదాడిపై నోరు విప్పిన పాక్ ప్రధాని

- మొదటి పేజీ తరువాయి

పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. "పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం" అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. "భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం" అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.

# పోప్ ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి.. అంత్యక్రియలకు హాజరైన భారత రాష్ట్రపతి ముర్ము, ప్రపంచ నేతలు

- మొదటి పేజీ తరువాయి

మందికి పైగా విశ్వాసులు, ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల ప్రతినిధులు, పలువురు దేశాధినేతలు, ప్రముఖులు హాజరై దివంగత పోప్‌కు తుది వీడ్కోలు పలికారు. భారత ప్రభుత్వం తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఈ అంత్యక్రియలకు హాజరైంది.

సెయింట్ పీటర్స్ బేసిలికా ప్రాంగణంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనలకు కార్డినల్ జియోవన్నీ బటిస్టా రే నేతృత్వం వహించారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కార్డినల్స్, ఆర్చ్‌బిషప్‌లు, బిషప్‌లు, మత గురువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్డినల్ రే మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ ప్రజల మనిషి అని, అందరి పట్ల విశాల హృదయంతో వ్యవహరించారని కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ చివరి క్షణం వరకు తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. "గత ఈస్టర్ ఆదివారం నాడు కూడా తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పటికీ, సెయింట్ పీటర్స్ బేసిలికా బాల్కనీ నుంచి ఆయన మనందరినీ ఆశీర్వదించిన దృశ్యం మన మదిలో చిరకాలం నిలిచిపోతుంది" అని కార్డినల్ రే పేర్కొన్నారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల జరుగుతున్న నష్టాన్ని చూసి పోప్ తీవ్రంగా కలత చెందారని, శాంతి స్థాపన కోసం, చర్చల ద్వారా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పిలుపునిచ్చారని ఆయన వివరించారు.

అంత్యక్రియల ప్రార్థనల అనంతరం, పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో రోమ్‌లోని 'బేసిలికా డి శాంటా మారియా మగ్గియోరే'కు తరలించారు. పోప్ ఫ్రాన్సిస్ తన వీలునామాలో పేర్కొన్న ప్రకారం, వాటికన్ గోడల వెలుపల ఈ బేసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేశారు. శతాబ్ద కాలంలో వాటికన్ వెలుపల ఖననం చేయబడిన తొలి పోప్... పోప్ ఫ్రాన్సిస్ కావడం గమనార్హం. కార్డినల్ కెవిన్ ఫారెల్ ఆధ్వర్యంలో ఖనన ప్రక్రియ పూర్తయింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జార్జ్ కురియన్, గోవా శాసనసభ డిప్యూటీ స్పీకర్ జోషువా డిసౌజా తదితరులు భారత ప్రతినిధి బృందంలో ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, బ్రిటన్ యువరాజు విలియం, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్‌మర్ సహా పలువురు ప్రపంచ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా రోమ్ నగరం అంతటా 2000 మందికి పైగా పోలీసులను మోహరించారు.

# జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

**పెన్ పవర్ డెస్క్:** విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ)లో రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై కూటమి (టీడీపీ-జనసేన-బీజేపీ) కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంతమైంది. ఈ పరిణామంతో కూటమి సభ్యులు సంబరాలు చేసుకున్నారు. డిప్యూటీ మేయర్ శ్రీధర్ అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడామని వారు వ్యాఖ్యానించారు. అవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరం కూటమి కార్పొరేటర్లు మీడియాతో మాట్లాడారు. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో విశాఖ నగరంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. కనీసం వీధి దీపాలు వెలిగించలేని, తాగునీటి సమస్యలు పరిష్కరించలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. తమ అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని, ఇది విశాఖ ప్రజల విజయమని అన్నారు. కొందరు వైసీపీ కార్పొరేటర్లు కూడా తమకు న్యాయం జరగలేదనే భావనతో, అభివృద్ధి కాంక్షించి అవిశ్వాసానికి మద్దతు పలికారన్నారు.

గత పాలనలో జరిగిన అవినీతికి, అభివృద్ధి రాహిత్యానికి ఈ అవిశ్వాస విజయంతో ముగింపు పలికామని కూటమి కార్పొరేటర్లు పేర్కొన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను కూటమి కైవసం చేసుకుంటుందని, ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని వారు తెలిపారు. ఈ విజయంతో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరోసారి నిరూపితమైం దని పలువురు కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు.

## ఫిట్జీపై ఈడీ కొరడా... డైరెక్టర్ ఇంట్లో రూ. 4.89 కోట్ల విలువైన బంగారం సీజ్

- మొదటి పేజీ తరువాయి

దిగింది. సంస్థ డైరెక్టర్ డి.కె. గోయల్ నివాసం, సీఈవో, సీఓఓ, సీఎఫ్ఓలతో పాటు పలు అధికారిక కార్యాలయాల్లో ఈడీ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ. 4.89 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ. 10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

ద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో వసూలు చేసిన నిధులను యాజమాన్యం పక్కదారి పట్టించి, వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారని, అధ్యాపకులకు జీతాలు కూడా చెల్లించలేదని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు ఈడీ పేర్కొంది. ప్రస్తుతం నడుస్తున్న బ్యాచ్‌ల విద్యార్థుల నుంచి సుమారు రూ. 206 కోట్లు వసూలు చేశారని, అయితే వారికి చెప్పినట్లుగా విద్యా సేవలు అందించలేదని ఈడీ తెలిపింది. నిధులను దుర్వినియోగం చేయడం వల్లనే ఘజియాబాద్, లక్నో, నోయిడా, ఢిల్లీ, భోపాల్, ముంబై సహా దేశవ్యాప్తంగా 32 కోచింగ్ సెంటర్లను ఆకస్మికంగా మూసివేశారని, దీనివల్ల 14,411 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఈడీ వివరించింది.

నోయిడా, లక్నో, ఢిల్లీ, భోపాల్ సహా పలు పోలీస్ స్టేషన్లలో ఫిట్జీ యాజమాన్యంపై నమోదైన పలు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూూ%) కింద కేసు నమోదు చేశారు. సోదాల్లో కీలకమైన పత్రాలు, డిజిటల్ ఆధారాలు లభించాయని, విద్యా సేవల ముసుగులో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేసేందుకు పథకం ప్రకారం నిధులను పక్కదారి పట్టించినట్లు ప్రాథమిక ఆధారాలు సూచిస్తున్నాయని ఈడీ అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోంది.

# ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు... ఇంటర్నేషనల్

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ పాలనలో ఇంటర్నేషనల్ స్థాయిలో లిక్కర్ స్కామ్ జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రూ.1.30 లక్షల కోట్ల విలువైన నగదు లావాదేవీలు జరగడం దేశంలో ఎక్కడైనా చూశామా అని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా దోచేయడం కోసమే మద్యం వ్యాపారంలో డిజిటల్ పేమెంట్లను జగన్ సర్కార్ అనుమతించలేదని ఆరోపించారు. ఓ వైపు ప్రధానమంత్రి మోదీ డిజిటల్ ఇండియా అంటుంటే జగన్ రెడ్డి మాత్రం క్యాష్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. ప్రస్తుతం ఈ కుంభకోణంపై విచారణ సాగిస్తున్న సిట్ మరింత లోతుగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లకు పరిమితం కాలేదని, రూ.10 వేల కోట్లకు పైనే అని అన్నారు. వేల కోట్ల అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగితే ఈడీ, సీబీఐ ఎందుకు రంగంలో దిగడం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు. రూ.1.30 లక్షల కోట్ల క్యాష్ ట్రాన్సాక్షన్ జరుగుతుంటే గత ఐదేళ్లు ఈడీ, సీబీఐ ఈ కుంభకోణంపై ఎందుకు దృష్టి సారించలేదన్నారు. 1989లో రూ.60 కోట్ల విలువైన బోఫోర్స్ కుంభకోణం రాజీవ్ గాంధీ కొంపముంచిందని, 2014లో 2జీ స్కాం మన్మోహన్ సింగ్‌ను దెబ్బకొట్టిందని గుర్తు చేశారు. ఈ రెండు స్కాములు కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా కోల్పోయే పరిస్థితి తెచ్చాయన్నారు. ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ ఆషామాషీ కేసు కాదని తెలిపారు. కరోనా సమయంలో 2020 మార్చి 23న లాక్ డౌన్ విధించారు... మే 4న మద్యం దుకాణాలను రీ ఓపెనింగ్ చేశారు... ఆ 42 రోజులు మాత్రమే మద్యం విక్రయాలు ఆగాయని, కానీ లక్షల క్రేట్ల మద్యం విక్రయాలు తగ్గిపోయినట్లు లెక్క చూపించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యవేక్షణలో నడిచిన కసిరెడ్డి అండ్ టీం ఎక్సైజ్ డిపార్టుమెంటులోని మద్యం డిపోలకు వెళ్లకుండా, స్కానింగ్ కాకుండా డిస్టిలరీల నుంచి నేరుగా దుకాణాలకు స్టాక్ తరలించి అక్రమంగా అమ్మేసుకున్నారని ఆరోపించారు.

మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబానికి చెందిన మెక్ డోవెల్ డిస్టిలరీ మూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అడిగినంత కమీషన్లు ఇవ్వలేదని నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్ల డిస్టిలరీలను అడ్డంగా మూసేశారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి 3 బాటిల్స్ తీసుకునే వెసులుబాటును కూడా తొక్కేశారని, తామిచ్చిన మద్యమే తాగాలని నియంతలా వ్యవహరించారని... జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కు డబ్బుపై ఉన్న వ్యామోహంతోనే ఇది జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు.

ఐఎస్ఐ గుర్తింపు పొందిన చెన్నైలోని ప్రముఖ ఎస్.జీ.ఎస్ లేబరేటరీ జగన్ ప్రభుత్వం విక్రయించిన సొంత మద్యం బ్రాండ్లపై సంచలన విషయాలను బయటపెట్టిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వైసీపీ ప్రత్యేకంగా ప్రోత్సహించిన ఆంధ్రా గోల్డ్, 9సీ హార్సెస్, సిల్వర్ స్ట్రైప్ విస్కీలలో ప్రమాదకరమైన పైరోగలాల్, ఐసోపులరిక్ యాసిడ్, డైఇథనాల్ టాలెట్ ఉన్నాయని తేల్చిందన్నారు. ఇవి తాగితే శరీరంలోని అవయవాలు దెబ్బతిని ప్రాణాలు కోల్పోతారని స్పష్టంగా నివేదికలు ఉన్నాయని తెలిపారు.

ఏపీలో కల్తీ మద్యం తాగి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల మంది మంచాన పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో సీఎంగా ఎన్నికైన వ్యక్తి వారి జేబుల్లోని డబ్బును లాక్కోవడమే గాక వారి ప్రాణాలను తీసేయడం దుర్మార్గమన్నారు.

కసిరెడ్డి అండ్ బ్యాచ్ మద్యం వ్యాపారాన్ని తమ చేతుల్లోకి తీసుకుందని, డిస్టలరీలను తమ గుప్పెట్లో పెట్టుకుని నాసిరకమైన మద్యం తయారు చేయించిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపించారు. బ్రాండ్ ను బట్టి క్రేట్(48 బాటిల్స్) కు రూ.150 నుంచి రూ.600 చొప్పున కమీషన్ వసూలు చేశారని, అనఫిషియల్ సేల్ తో ఒక్కో క్రేట్ కు రూ.10 వేల వరకు ఆర్జించారని తెలిపారు. నడిబజారులో జరిగిన ఈ స్కామ్ ప్రత్యక్షంగా కనిపిస్తోంది.. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈడీ, సీబీఐలను రంగంలోకి దించాలని ఆయన కోరారు. రూ.1000 లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగిని ఏసీబీ అరెస్ట్ చేసి జైలుకు పంపుతుందని, వేల కోట్లు దోచేసి ప్రజల ప్రాణాలు తీసేసిన వారికి ఏ శిక్ష వేయాలని ప్రశ్నించారు.

క్యాష్ ట్రాన్సాక్షన్ కరెక్ట్ అని, ఈ మందు తాగినందున ఎవరూ చనిపోలేదు అని వైసీపీలోని పెద్ద నాయకులు, జగన్ రెడ్డి రైట్లు, లెఫ్టులు ఎవరైనా చెప్పగలరా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి సవాల్ చేశారు. మధ్యలో లక్షల క్రేట్ల మద్యం సేల్ ఎందుకు తగ్గిపోయిందో సమాధానం చెబుతారా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి కల్తీ మద్యం పోసి ప్రాణాలు తీయడం క్షమించరాని నేరం అన్నారు.

## హైదరాబాద్‌లో అందాల పోటీలు.. నందిని గుప్తాకు స్వాగతం పలికిన పొన్నం ప్రభాకర్, స్మితా సబర్వాల్

- మొదటి పేజీ తరువాయి

నందిని గుప్తాను శాలువాతో సత్కరించి, మిస్ వరల్డ్ పోటీల విజయవంతానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులను, పర్యాటకులను మరింతగా ఆకర్షించే లక్ష్యంతో ఈ అంతర్జాతీయ స్థాయి అందాల పోటీలకు ఆతిథ్యం ఇస్తోంది. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించే ఈ పోటీలు మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పోటీలలో సుమారు 140 దేశాలకు చెందిన అందగత్తెలు పాల్గొంటారని అంచనా. పోటీలలో భాగంగా వివిధ కార్యక్రమాలను తెలంగాణలోని చారిత్రక, పర్యాటక ప్రాముఖ్యత కలిగిన 10 ప్రాంతాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, ప్రారంభ, ముగింపు వేడుకలను హైదరాబాద్ మహానగరంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ భారీ కార్యక్రమం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచానికి పరిచయం చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది.

## ఏపీ లిక్కర్ స్కాం కేసు: సజ్జల శ్రీధర్ రెడ్డికి రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

గత వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారం చేపట్టిన తర్వాత, కొత్త మద్యం విధానం పేరుతో నెలనెలా రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్ల వరకు అక్రమంగా ముడుపులు వసూలు చేసేందుకు కుట్ర జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ కుట్రలో భాగంగా జరిగిన కీలక సమావేశాల్లో శ్రీధర్‌రెడ్డి కూడా పాల్గొన్నారని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సమావేశాల్లో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, నాటి ప్రభుత్వ ఐటీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, అదే సంస్థ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్ వంటి వారు కూడా పాల్గొన్నట్లు కేసు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. ఈ ఆరోపణల నేపథ్యంలోనే సిట్ అధికారులు శ్రీధర్‌రెడ్డిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మరో పథకం ప్రారంభించాం

- మొదటి పేజీ తరువాయి

అక్కడ మత్స్యకార సోదరులతో నేరుగా మాట్లాడి వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నానని వివరించారు. ప్రభుత్వ పరంగా వారికి అన్ని విధాలా మేలు చేసే కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఆ కష్టజీవులతో గడిపిన సమయం, రాష్ట్ర ప్రజల కోసం మరింత కష్టపడి పనిచేయాలనే తన సంకల్పాన్ని మరింత దృఢపరిచిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్.. 38 మంది నక్సలైట్లు మృతి!

- మొదటి పేజీ తరువాయి

ఉందని సమాచారం. కానీ, మావోల మృతిపై ఇప్పటివరకు అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కాగా, కర్రెగుట్టల కూంబింగ్ కొనసాగుతున్న వేళ శుక్రవారం మధ్యాహ్నం బస్తర్ మావోయిస్టుల ఇంచార్జ్ పేరిట లేఖ ఒకటి విడుదలైంది. ఆ లేఖలో ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలని, తాము శాంతి చర్చలకు సిద్ధమని కేంద్రంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మావోలు విజ్ఞప్తి చేశారు.

## స్టూడెంట్ వీసాపై వెళ్లి.. ఉగ్రవాదిగా మారి

- మొదటి పేజీ తరువాయి

నుంచి పాకిస్తాన్ వెళ్లే ముందు సరిహద్దు అవతల పనిచేస్తున్న నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నాడు. స్టూడెంట్ వీసాపై పాకిస్తాన్‌లో చేరిన తర్వాత తన కుటుంబంతో సంబంధాలను తెంచుకున్నాడు. దాదాపు ఎనిమిది నెలల పాటు అతను ఎక్కడున్నాడనేది కుటుంబ సభ్యులకు తెలియలేదు. థోకర్ 2024 అక్టోబర్‌లో పూంచ్-రాజౌరి సెక్టార్ ద్వారా నియంత్రణ రేఖ దాటి ఇండియాలోకి వచ్చినట్టు నిఘా వర్గాలు నిర్ధారణకు వచ్చాయి. ఈ ప్రాంతంలోని భూభాగం నిటారుగా ఉన్న కొండలు, దట్టమైన అడవులు ఉంటాయి. ఇక్కడి నుంచి రావడం చాలా కష్టమని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఈ సమయంలో థోకర్ తోపాటు నలుగురు వ్యక్తులు కూడా భారత భూభాగంలోకి వచ్చాయి. వారిలో ఒకరు పాకిస్తానీ జాతీయుడు, పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరొక ప్రధాన నిందితుడు హాషీమ్ మూసా, అతని అలియాస్ సులేమాన్ అని కూడా పిలుస్తారు. వీళ్లంతా భారత్ భూభాగంలోకి ప్రవేశించడంలో థోకర్ కీలక పాత్ర పోషించినట్టు నిఘా వర్గాలు అంచనాకు వచ్చాయి. జమ్మూలోకి వచ్చిన తర్వాత కొండలు, అటవీ ప్రాంతాల్లో నివాసం ఉన్నట్టు తెలుస్తోంది. అతనితోపాటు వచ్చిన పాకిస్తానీకి రహస్య స్థావరం ఏర్పర్చినట్టు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.




## మూగజీవాలకు వైద్య సేవలు

# అభినందనీయం

### – జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 26

మూగజీవాల పాలిట ప్రాణదాతలుగా పశు వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రం నందు జరిగిన ప్రపంచ పశువైద్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెహల్గాం లో ఈనెల 22న ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మ కు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. అనంతరం ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పంపిన సందేశాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి మూగ జీవాలకు వైద్య సేవలు అందిస్తున్న పశు సంవర్ధక శాఖ సిబ్బందికి ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని తెలుపుతున్నట్లు అన్నారు. మానవాళికి ప్రత్యక్షంగానే ఉపయోగపడే మూగ జీవాలకు అందిస్తున్న బహుళ సేవలను మననం చేసుకునేందుకు ఏటా ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశు వైద్య దినోత్సవంగా జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. పశువులకు వైద్య సేవలతో పాటు పశువుల నుంచి సోకే జూనోటిక్ వ్యాధుల నివారణలో పశు వైద్యులు ప్రధానపాత్ర పోషిస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా ఒక విజన్ డాక్యుమెంట్ ను రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా విజన్ డాక్యుమెంట్ లో లైవ్ స్టాక్ సెక్టార్ 9, 735 కోట్ల రూపాయల జీడీపీ తో మొదటి స్థానంలో ఉందన్నారు. అలాగే పాల ఉత్పత్తి లో రాష్ట్రంలో 5వ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లా అని, 17,525 కుటుంబాలు పేదరికంలో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పి 4 విధానంలో వీరిని అభివృద్ధి చేసేలా 15 శాతం వృద్ధి రేటు తో ప్రణాళికలు రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎక్కువ శాతం పేద కుటుంబాలు పాడి పరిశ్రమపై ఆధారాపడి జీవిస్తున్నారన్నారు. పాడి పరిశ్రమలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో



నిలిపేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పశు సంవర్ధక శాఖ సిబ్బందికి నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మెమొంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. బేబీ రాణి, పశు సంవర్ధక శాఖకు సంబంధించి వైద్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం

## ఆకలి..అప్పులు..ఆవేదన

# ఇదేనా వికసిత్ భారత్

### – ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ సూటి ప్రశ్న



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 26**

11 సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేసింది కంటికి కనిపించడం లేదని, ఆకలి అప్పులు ఆవేదన, కన్నీళ్లు, నిరుద్యోగం మాత్రమే దేశంలో కనిపిస్తోందని ఇదేనా వికసిత్ భారత్ అని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ ప్రధానిని ప్రశ్నించారు. ఒంగోలులోని స్థానిక ఎంసిఏ భవనంలో శనివారం కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ పత్రిక సమావేశం నిర్వహించారు. సమావేశంలోని ముఖ్యాంశాలు.. చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యేను (1978) చేసింది కాంగ్రెస్. మంత్రిని (1980) చేసింది కాంగ్రెస్. ఎన్టీఆర్ ను కాదని, చంద్రబాబును ముఖ్యమంత్రిని (1995) చేసింది కాంగ్రెస్ పార్టీ. ఎన్టీ రామారావును దించి, తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు లాక్కుంటే, ఎన్టీ రామారావు, పీవీ నరసింహారావు కు ఫోన్ చేసి, మీ పార్టీతో అలయన్స్ పెట్టుకుంటానని చెప్పారు. కానీ పీవీ నరసింహారావు ఎన్టీఆర్ ప్రతిపాదనకు ఒప్పుకోలేదు. చంద్రబాబు నాయుడుకు ఫుల్ సపోర్ట్ ఇచ్చి, ఆయన ముఖ్యమంత్రి కావడానికి సంపూర్ణ సహకారం అందించారు. అప్పట్లో పివి, కాంగ్రెస్ అండతో,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. దళితుల ఇళ్లల్లో కాంగ్రెస్ పార్టీ ఉంది. మహాత్మా గాంధీ స్వాతంత్రోద్యమం ఎక్కడ నుంచి మొదలుపెట్టారో చాలా మందికి తెలియదు. పంజాబ్ లో, జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదం మొదలైంది. దీనిపై రీసెర్చ్ జరగాలి. శాంతియుత చర్చలు అవసరముంది. ప్రధాని వారానికి ఒకసారి విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. వెళ్లి ఏం సాధించారు? 11 సంవత్సరాలలో ఒక్క ప్రెస్ కాన్ఫరెన్స్ కూడా ఎందుకు నిర్వహించలేదు? 8 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా పేదవాళ్లకు ఇచ్చానని అంటున్నారు.

నిజంగా భారతదేశం వెలిగిపోతావుందా? ఎక్కడ చూసినా, ఆకలి, నిరుద్యోగం, అసంతృప్తి, అప్పులు, ఆవేదన కనిపిస్తోంది! ఇది వికసిత్ భారత్ కాదు, విసిగిపోయిన భారత్. ధరలు బాగా పెంచేశారు. టాక్స్ లు బాగా పెరిగిపోయాయి. పన్నులు పెరగడం, ధరలు పెరగడం, ప్రజలు రోడ్లపైకి రావడం ఇదేనా వికసిత్ భారత్? రాజ్యాధికారం వైపు దళితుల అడుగులు పడ్డది. వీళ్లను క్రైమా చేయాలని అనుకున్నారు. అందులో భాగంగానే వర్గీకరణ ఆర్డినెన్స్ తెచ్చారు. ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ వర్గీకరణ కాదు. అది వక్రీకరణ. దేశ జనాభాలో 25% ఉన్న ఎస్సీ, ఎస్టీలకు ఒక్క శాతం బ్యాంకు రుణాలు అందుతోంది. 50% జనాభా కలిగిన ఓబీసీలకు 2% లోపు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి. మార్వాడీలకు, గుజరాతీలకే బ్యాంకులు అప్పులు ఇస్తున్నాయి. వేల కోట్లు రుణాలు తీసుకుని, ఎగ్గొట్టుతున్నారు. దళిత బాలికలు, బాలలు పేదవాళ్లుగానే మిగిలిపోతున్నారు. కార్పొరేట్లకు వేల ఎకరాలు భూములు ఇస్తున్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఎందుకివ్వరు?. ఈ విలేకరులు సమావేశంలో కాంగ్రెస్ నాయకులు విజయేంద్ర పాల్గొన్నారు.

# శారీరక మానసిక రుగ్మతుల నివారణకు ఫిజియోథెరపీ దోహదం

**గ్రామ సచివాలయాల ఉద్యోగులకు ఫిజియోథెరపీ పై అవగాహన కల్పించిన హైదరాబాద్ నిమ్స్ మెడికల్ ఇన్స్టిట్యూట్ ఫిజియోథెరపిస్టులు.**

**పెయిన్ కిల్లర్ మాత్రలు, సెల్ ఫోన్ వాడకం, శారీరక వ్యాయామం, మానసిక వత్తిడులు తదితర అంశాలపై అవగాహన కల్పించిన ఫిజియోథెరపిస్ట్.**

**గ్రామ సచివాలయాల ఉద్యోగులు మానసిక వత్తిడులను తగ్గించుకోవాలి– ఎంపీడీవో మస్తాన్వలి.**

**సెల్ఫోన్ వాడకం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువ– ఎంపీపీ కామూరి అమూల్య.**







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 26.**

శారీరిక మానసిక రుగ్మతలను తగ్గించుకోవటానికి ఫిజియోథెరపీ దోహదపడుతుందని హైదరాబాద్లోని నిమ్స్ మెడికల్ ఇన్స్టిట్యూట్ ఫిజియోథెరపిస్ట్ రమేష్ తెలిపారు .కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపాలులో శనివారం ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి అధ్యక్షతన గ్రామ సచివాలయాల ఉద్యోగులకు ఫిజియోథెరపీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ సమావేశానికి మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెయిన్ కిల్లర్స్ మాత్రలు వాడకం వల్ల కలిగే అనర్థాలను ,సెల్ఫోన్ వాడకం వల్ల జరుగుతున్న నష్టాలను వివరించారు .తలనొప్పి ,నడుము నొప్పి ,వెన్నెముక నొప్పి ,కాళ్ళ నొప్పులు, మెడ నొప్పి తదితర వాటికి పెయిన్ కిల్లర్లు మాత్రలు వాడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుని అవసరంలేదని, ఫిజియోథెరపీ ద్వారా శారీరక ,మానసిక సమస్యలను అధిగమించవచ్చని రమేష్ పేర్కొన్నారు .ఆ సందర్భంగా ఫిజియోథెరపీ కిట్ ను ప్రదర్శించి దాని వినియోగించే విధానం దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. చిన్న పిల్లలు మధ్య వయస్కులు పెద్దవారు కూడా కిట్ ను వినియోగించుకోవచ్చు అన్నారు. షుగర్, బీపీ, గ్యాస్ ట్రబుల్ ,పక్షవాతం, పార్శ్వపు తలనొప్పి ,తదితర వాటికి మందులతో కాకుండా సాధారణ చిట్కాలతో, వ్యాయామంతో నయం చేసుకోవచ్చు అని వివరించి ఉద్యోగులతో చేయించారు. ముఖ్యంగా వ్యాయామం ద్వారా వాటిని అధిగమించవచ్చని ఆయన వివరించారు. ఎంపీడీవో మస్తాన్వలి మాట్లాడుతూ గతంలో పది కిలోమీటర్ల వరకు కూడా ఉద్యోగస్తులు కాలినడకన లేదా సైకిల్ పై రాకపోకలు సాగించే వారిని ,అంతేగాక సేంద్రియ ఎరువులతో పండించిన ఆహారపు పదార్థాలను వినియోగించే వారని, దీనితో శారీరకంగా మానసికంగా బలంగా ఉండేవారని అన్నారు. అయితే కాలానుగుణంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా శారీరక వ్యాయామం పూర్తిగా తగ్గిపోయిందని, దీనితో శారీరక మానసిక సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ,అంతేకాక శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఉద్యోగస్తులు కూడా తీవ్ర మానసిక ఒత్తిడి లకు గురవుతున్నారని ఆయన తెలిపారు .కావున ప్రతి ఉద్యోగి వ్యాయామం, యోగ, ధ్యానం, నడక తదితర వాటిని అలవాటు చేసుకోవాలని కోరారు. మండలాధ్యక్షురాలు అమూల్య మాట్లాడుతూ సెల్ ఫోన్ల వాడకం లోనికి వచ్చిన తర్వాత ప్రజల జీవన విధానం పూర్తిగా మారిపోయిందని ,టీవీల కంటే కూడా సెల్ ఫోన్ లకు ఎక్కువ ప్రాధాన్య ఇస్తున్నారని, తద్వారా సమయం వృధా కావడమే కాకుండా అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. గతానికి భిన్నంగా ప్రజల జీవన విధానం పూర్తిగా మారిపోయిందని, మార్కెట్ కి వెళ్లాలన్న నడకకు బదులుగా వాహనాలు వినియోగిస్తున్నారని దీనితో ఆరోగ్యాలు కూడా దెబ్బతింటున్నాయన్నారు. ఉద్యోగులు ఆహార అలవాట్లు, జీవన విధానం మార్చుకోవాలని మంచి ఆహారం తీసుకుంటూ శారీరక వ్యాయామం చేస్తూ మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటూ జీవన ప్రయాణం సాగించాలని ఆమె కోరారు . ఎంపీపీ ఎంపీడీవోలకు ఉచితంగా ఫిజియోథెరపీ కిట్లను అందించగా గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఒక్కొక్క కిట్ ను 1050 రూపాయలు చొప్పున విక్రయించారు .ఆ కార్యక్రమంలో మరో ఫిజియోథెరపిస్ట్ రాంజీ గోవింద్, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య ,హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి ,గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మూగజీవాల దాహార్తిని తీర్చండి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 26**

ఈ వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జంతువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను, పక్షుల కోసం ఏర్పాటుచేసిన నీళ్ల ఉట్టిలను శనివారం నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలలో నీటి తొట్టెలు, ఉట్టిలను ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వము, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా మూగజీవాల దాహాన్ని కూడా తీర్చాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ దిశగా స్వచ్ఛంద సంస్థలు కూడా మరింతగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. మేయర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో పాటు స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు సూచనల మేరకు నగరంలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ తొట్టెలు, ఉట్టిలలో నీళ్లు తగ్గితే గమనించిన వెంటనే స్థానిక ప్రజలు కూడా వీటిని నింపే ప్రయత్నం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. పశు సంరక్షణ సంస్థలు అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అశోక్ బాబు, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ, ' సేవ్ ది యానిమల్ ' ఫౌండేషన్ ప్రతినిధులు దివ్య, శ్రీదేవి, ' పీపుల్ ఫర్ యానిమల్ ' ఫౌండేషన్ ప్రతినిధి సికిందర్, నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, ఇతర అధికారులు, పలువురు ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

## పొదిలి మున్సిపల్ కమిషనర్‌ను కలసిన దేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 26**

పొదిలి మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ నారాయణరెడ్డిని తెలుగుదేశం నాయకులు పలువురు కలుసుకున్నారు శనివారం నాడు మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు నారాయణరెడ్డి బదిలీపై ఇటీవలే పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం నాయకులు కమిషనర్ నారాయణరెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు ముందుగా కమిషనర్ ను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి తమ అభినందనలను తెలియజేశారు కమిషనర్ నారాయణరెడ్డిని కలసిన వారిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, సామి రాజా, గునుపూడి కృష్ణ, వెంకటేశ్వర్లు, కారం శెట్టి కిషోర్, ఎస్ ఖాదర్ భాష, రావూరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పొదిలిలో పేద కుటుంబానికి మానవత స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సాయం



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 26**

పొదిలిలో ఒక పేద కుటుంబానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం అందిం చి ఆదుకుంది పట్టణంలోని శ్రావణి ఎస్టేట్ లో నివసిస్తున్న బుడం గుంట్ల వేణుగోపాల్ అనారోగ్యంతో మరణించారు ఈ సమాచారం తెలుసుకున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శనివారం నాడు వేణుగోపాల్ ఇంటికి వెళ్లి , మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు అలాగే వేణుగోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు వేణుగోపాల్ అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యుల కు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మువ్వల పార్థసారథి, డైరెక్టర్లు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కే వెంకట సుబ్బారెడ్డి, కార్యదర్శి బండి అశోక్, జి శ్రీనివాసులు, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ గతివిధి





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 26**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ గతివిధి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్ లో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి తెలియజేశారు. కళాశాలకు చెందిన 600 మంది విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, చెట్లు పెంచడం తదితర అంశాలపై మాట్లాడారు. అద్భుతంగా ప్రసంగం ఇచ్చిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. కళాశాలప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ శివాజీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరించి, దాన్ని ఎలా నివారించాలో విద్యార్థులకు తెలియజేశారు. పర్యావరణాన్ని కాపాడతామని, అది తమ బాధ్యతగా తీసుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యత అని ఈ సందర్భంగా క్విస్ కళాశాల ప్రిన్సిపల్ వై.వి. హనుమంతరావు అన్నారు. పాత రోజుల్లో ప్రతి ఒక్కరు పాటించే పద్ధతులు మనం అవలబిస్తే ఆరోగ్యంగా ఉంటామని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ గతివిధి ప్రతినిధులు చంద్రశేఖర్, అశోక్, డాక్టర్ కాలె మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని క్విస్ కళాశాల ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ సి.హెచ్. హిమబిందు, ఎంసీఏ హెచ్ వోడీ డాక్టర్ కొండల్ రావు, బీ ఫార్మసీ హెచ్ వోడీ డాక్టర్ రేవతి, డాక్టర్ విద్యానాథ బాబు పర్యవేక్షించారు.

## అంగన్వాడి కార్యకర్తల సెక్టార్ సమావేశం





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 26**

చంద్రశేఖరపురం మండల కేంద్రంలోని వడ్డే పాలెం అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా వెలిగండ్ల ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారిణి జి.దేవకృపావరం మరియు మండల విద్యాశాఖ అధికారి జె. ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవకృపావరం మాట్లాడుతూ ఆరేళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించుటకు తల్లిదండ్రులతో మాట్లాడి చేర్పించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. అంగన్వాడి కేంద్రం నిర్వాహన మరియు వివిధ కార్యక్రమాలపై కార్యకర్తలు చేయవలసిన విధి విధానాలను తెలియజేశారు. ప్రతి సమాచారంను ఆన్లైన్లో నమోదు చేయవలెనని ప్రతిదీ జవాబుదారి తనముగా పనిచేయాలని కార్యకర్తలకు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి జె. ప్రసాద్ రావు మాట్లాడుతూ 6 సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించి మరియు వారి పేరును నమోదు చేసుకొని వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు చేర్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశమునకు ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం సామ్యేలు, యాక్టివ్ సూపర్వైజర్లు సరళ రెడ్డి, రజని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునిక వైవాహిక జీవితానికి అర్ధనారీశ్వర తత్వం ఆదర్శం

### - ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 26**

ఆధునిక వైవాహిక జీవితానికి పార్వతీ పరమేశ్వరుల అర్ధనారీశ్వర తత్వం ఆదర్శంగా నిలుస్తుందని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. రెంటచింతల సీతామహాలక్ష్మి పేరుతో మార్కాపురంలోని మార్కండేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటుచేసిన స్మారక ఉపన్యాసంలో పొన్నూరు వేంకట శ్రీనివాసులు "అర్ధనారీశ్వర తత్వం - ఆధునిక వైవాహిక జీవితం" అనే అంశంపై ప్రసంగించారు. సృష్టి ప్రారంభంలోనే పరమేశ్వరుడు పార్వతి దేవికి తన శరీరంలో అర్థం భాగాన్ని ఇచ్చి కలియుగంలో భార్యాభర్తల అనుబంధానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. కొత్తగా వివాహమైన నూతన దంపతులు అర్ధనారీశ్వర తత్వాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా నిండు నూరేళ్లు భార్యాభర్తలు రెండు శరీరాలు ఒక ఆత్మగా గడపవచ్చని అన్నారు. అటువంటి కుటుంబాల వల్ల కుటుంబ శ్రేయసే కాకుండా, సమాజ శ్రేయస్సు, ప్రపంచ శ్రేయస్సు కూడా ముడిపడి ఉంటాయని అన్నారు. శివుడు అంటే శాంతి స్వరూపుడని, శివ ఆరాధన వల్ల సకల ఐశ్వర్యాలు, సంపదలు కలగటమే కాకుండా మోక్షాన్ని కూడా ఇచ్చే మహాదేవుడు పరమేశ్వరుడని తెలిపారు. ఉపన్యాసం అనంతరం కార్యక్రమ నిర్వాహకులు రెంటచింతల అంబయ్య శాస్త్రి, సీనియర్ అడ్వకేట్ పురాణం సుబ్రహ్మణ్యం ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు కె.వి.రమణారెడ్డి, రఫీ, ఎం.వి. రమణ, తోట శ్రీనివాసరావు, ఐటిఐ కాలేజీ లెక్చరర్ డి. మధుసూదనరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ శిక్షణ తరగతులు హాజరైన మండల యూటీఎఫ్ నాయకులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 26**

యుటిఎఫ్ శిక్షణ తరగతులను జిల్లాస్థాయిలో ఒంగోలులో నిర్వహించారు ఈ సందర్భంగా చంద్రశేఖరపురం మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ పాదుషా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యారంగంలో ప్రభుత్వము తీసుకుంటున్న నిర్ణయాలపై తెలియజేశారని తెలిపారు. శిక్షణ తరగతులకు మండలం నుండి యుటిఎఫ్ నాయకులు జి నాగేంద్ర, జె. వెంకట్రావు, ఎన్ తిరుపతయ్య, కే వెంకటేశ్వర్లు, ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి అభినందనలు తెలియజేసిన యూటీఎఫ్ గుడ్లూరు మండల శాఖ



**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 26**

ఈ సంవత్సరం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మండలంలో ప్రథమ స్థానం సాధించడం పట్ల యూటిఎఫ్ గుడ్లూరు మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. మండలం ప్రథమ స్థానం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బసిరెడ్డిపాలెం విద్యార్థిని దొరిశెల వర్షిణిని యుటిఎఫ్ గుడ్లూరు మండల శాఖ మరియు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లుతో కలిసి విద్యార్థినికి మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదే పాఠశాల నుంచి 500 పైగా మార్కులు సాధించిన 9 మంది విద్యార్థులకు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బందికి అభినందనలను మండల యూటీఎఫ్ శాఖ తెలియజేసింది.

## స్త్రీ నిధి రుణాలతో మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యం



**గిద్దలూరు,పెన్ పవర్,ఏప్రిల్ 26**

మహిళల జీవనోపాధి పెంపుదలలో స్త్రీనిధి రుణాలు కీలక భూమికను పోషిస్తున్నాయని స్త్రీనిధి జిల్లా జనరల్ మేనేజర్ సిరివెళ్ళ చార్లెస్ హర్షవర్ధన్ అన్నారు.ఈ రుణాల సద్వినియోగం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యం అవుతుందన్నారు. స్థానిక డి.ఆర్.డి.ఎ - వెలుగు కార్యాలయంలో శనివారం జరిగిన గిద్దలూరు మండల మహిళా సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.రుణాలు పొందిన డ్వాక్రా మహిళలు నూరుశాతం రికవరీ ఉండేలా చూడడంలో క్షేత్ర స్థాయిలో వివోఏలకు గ్రామ సంఘాల బాధ్యులు సహకరించాలని కోరారు. స్త్రీనిధి రుణాలను సక్రమంగా, త్వరితగతిన రికవరీ చేయించడం కోసం బ్యాంక్ బ్రాంచ్ లకు వెళ్లకుండా పేటీఎం ద్వారా చెల్లింపుకు వెసులుబాటు ఉందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా స్త్రీనిధి రుణాలు డ్వాక్రా మహిళలకు అందేలా సిబ్బంది, వివోఏలు కృషి చేసి దాంతోపాటు మొండి బకాయిలు లేకుండా చేయాలని కోరారు. డి.ఆర్.డి.ఎ ఏరియా కో-ఆర్డినేటర్ కుందూరు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ సామాజిక పెట్టుబడి నిధి రుణాలు, ఎస్సీ,ఎస్టీ మహిళలకు మంజూరు చేసిన ఉన్నతి రుణాలు నూరు శాతం రికవరీకి సిబ్బంది, గ్రామ సంఘాల బాధ్యులు కృషి చేయాలన్నారు. వెదురు సాగు నిమిత్తం అర్హులైన మహిళలను గుర్తించి సాగుకు ప్రోత్సహించే ప్రక్రియను వేగిరం చేయాలన్నారు. వెలుగు ప్రాజెక్ట్ ద్వారా అమలవుతున్న పథకాలపై,సంఘాల గ్రేడింగ్ పై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎపిఎం కె. నరేశ్, స్త్రీ నిధి మేనేజర్ రాజేశ్వరి, మండల సమాఖ్య అధ్యక్షురాలు పఠాన్ జైనాబి,సి.సిలు ఎ.సిహెచ్. వెంకటేశ్వర్లు,పి.శిరీష, జి. రంగనాయకులు,కె.కల్పన, అక్కౌంటెంట్ బి.రత్న వివోఏలు,గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సబ్ జైల్ ను తనికీ చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ ఆవేశం అనర్ధదాయకం





**గిద్దలూరు పెన్ వర్ ఏప్రిల్ 26**

గిద్దలూరు లోని సబ్ జైల్ ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలను ఉంచే రూములను , అందులోని సదుపాయాలను పరిశీలించారు . సరుకుల నాణ్యతను పరిశీలించి , అందుచున్న సదుపాయాలను విచారణలో ఉన్న ఖైదీలతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. వారిపై ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంతంగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ,వారి కేసును వాదించడానికి ఉచితంగా న్యాయవాదిని , న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పొందవచ్చునన్నారు. అందుకు అర్జి పెట్టుకోవాలన్నారు .వారికి అరెస్టు ,బెయిల్ ,ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు .తప్పులు చేస్తే అవి నేరాలు అవుతాయని, ఆవేశం అనర్ధదాయకమని, తరువాత పశ్చాత్తాప పడితే ప్రయోజనం ఉండదన్నారు. చట్ట ప్రకారం శిక్షకు అరులు అవుతారన్నారు .ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ యు .లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ %రీది%.ఫాజిల్ , పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు , సబ్ జైలు సిబ్బంది మరియు విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు...గౌరవనీయ కార్యనిర్వాహక చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశముల మేరకు మే నెల 10 వ తారీకున జరగవలసిన జాతీయ లోక్ అదాలత్ జులై నెల 5 వ తారీకుకు వాయిదా పడిందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ తెలియజేసారు.

# టూరిస్టులపై దాడి పిరికిపంద చర్య

**కాశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత శాంతి భద్రతలు స్థాపించాము అని గొప్పగా చెప్పుకునే బిజెపి ప్రభుత్వం ఈ ఉగ్రవాద చర్యలకి ఏమి సమాధానం చెప్తారు**

**ఉగ్రవాదం మతోన్మాదం ఏ స్థాయిలో ఉన్నా ప్రజలందరూఖండించాలి**

**ఈ దాడికి భద్రతాపరమైన లోపాలు ఉన్నాయని ప్రభుత్వం ఒప్పుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం**

**స్టేట్ అసంఘటిత కార్మికుల కాంగ్రెస్ పార్టీ చైర్మన్ మరియు దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కైపు వెంకటకృష్ణా రెడ్డి**




**దర్శి ఏప్రిల్ 26 పెన్ పవర్ :**

టూరిస్టులపై జరిగిన ఉగ్ర దాడి పిరికి పంద చర్య అని కైపు వెంకటకృష్ణా రెడ్డి విమర్శించారు. స్థానిక గడియారం స్తంభం దగ్గర కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ దాడిలో 26 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయ పడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దాడిలో మరణించిన వారిలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉగ్రవాదంపై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర, ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఈ దుర్ఘటన దేశంలో శాంతి భద్రతల వైపల్యానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. దేశంలో శాంతిభద్రతలు గాలికొదిలేసి రాష్ట్ర ప్రభుత్వాలు కూల్చే పనిలో హెూం మంత్రి అమిత్ షా బిజీగా ఉన్నార ని విమర్శించారు. ఈ దుర్ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కైపు వెంకటకృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర అధ్యక్షులు పౌలేష్, దర్శి మండల అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, తాళ్లూరు మండల అధ్యక్షులు కూకట్ల వీరబ్రహ్మం, కుర్చేడు మండల అధ్యక్షులు షేక్ మీరవలి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాటన్ వెంకట రమణారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ప్రశాంత్,షేక్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు 20వేల జీవన భృతి - జిల్లా కలెక్టర్

**కలెక్టరేట్ ఒంగోలు,**
**పెన్ పవర్ ఏప్రిల్ 26**



ప్రతి ఏటా 2 నెలల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్సకార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతిని రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. శనివారం ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మత్స్య శాఖ ఏర్పాటు చేసిన సముద్ర చేపల వేట నిషేధ కాలంలో నిషేద భృతి పంపిణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని, మెగా చెక్కు ను మత్స్య కారులకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చేపల వేట నిషేధం వలన ప్రభావితమయ్యే ప్రతి మత్స్యకారుని కుటుంబానికి ఇచ్చే సహాయం భృతిని రాష్ట్ర ప్రభుత్వం పది వేల నుండి ఇరవై వేల వరకు పెంచడం జరిగిందని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రకాశం జిల్లాలో 2025-26 సంవత్సరానికి గాను 5,501 మంది సముద్ర మత్స్యకారులకు ఒక్కో కుటుంబానికి ఇరవై వేల రూపాయల చొప్పున మొత్తం పదకొండు కోట్ల ఇరవై వేల రూపాయలు లబ్ధి చేకూరనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొత్తపట్నం, ఒంగోలు, టంగుటూరు, సింగరాయకొండ, నాగులుప్పలపాడు మండలాలకు చెందిన 5,501 మంది మత్స్యకారులకు ఈ భృతిని అందచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా శ్రీకాకుళం జిల్లాలో నేడు ఈ భృతిని మత్స్యకారులకు అందచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస రావు, కొత్తపట్నం ఎంపిపి అంజిరెడ్డి, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు పేరయ్య, మత్స్యకార సంఘాల ప్రతినిధులు తిరుపతిరావు, సున్నం తిరుపతి, రాయం శ్రీనివాసరావు, వివిధ మత్స్య కార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గంలో ఉగ్ర దాడిలో మరణించిన వారికీ న్యాయవాదులు సంతాపం



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 26**

బార్ అసోసియేషన్ హాల్ లో పాలుగుల్ల నాగ శేషసాయనరెడ్డి అధ్యక్షతన న్యాయవాదుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జమ్మూ కాశ్మీరు లో పహాల్గంలో పాకిస్తాన్ ఉగ్రముఖాలు చేసిన దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతించాలని సంతాపం తెలియచేసారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలుగుల్ల నాగ శేషసాయనరెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులమన దేశంలో మతకల్లోలలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తుందని. కేంద్ర ప్రభుత్వం ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. భారతదేశంలో మనమందరం ఐక్యతతో కలిసికట్టుగా పాకిస్తాన్ ఉగ్రవాద ఆలోచనలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ఉదయగిరి మల్లిఖార్జునరావు, సీనియర్ న్యాయవాదులు వల్లెల వెంకటరామిరెడ్డి, శివాపురం వెంకట నాగేంద్రబాబు, శివాపురం భాస్కర్ రావు, కాకునూరి హిమశేఖరరెడ్డి, మొఘల్ హజేరాంబి, రవిప్రకాష్, షేక్ యాసిన్ బాషా, భూపని వెంకటేశ్వర్లు, ఏ జి పి దాసరి సంగీతరావు, పరదేశీ నిరంజన్ కుమార్, అవిరేని కేశవ రావు, కటారు పోలిరెడ్డి ముతముల్ల రంగారెడ్డి, భూపతి ఇస్సాక్, ఆవులమంద తిరుమల ప్రసాద్, బొద్దు ప్రకాష్, దూదేకుల సిద్దయ్య, విజయకుమారరెడ్డి, ఏమ్మి రైడర్ బాబు, సంధ్యారాణి, అహల్య, లావణ్య, ఫజిల్, అదిల్, వలసాని సుధీర్, రాజకుమార్ నాయక్, వర్ర బాలకృష్ణ, ఆదిత్య కుమార్ రెడ్డి, లు పాల్గొన్నారు.

# గిద్దలూరు సెయింట్ పాల్స్ కాలేజ్ బి.ఎడ్ 1998-99 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 26**

ఒక మధుర జ్ఞాపకం ఒక భావోద్వేగ ఆహ్వానం వంద మందికి పైగా జీవితపు ప్రయాణాల్లో ముందుకు సాగుతున్న పూర్వ విద్యార్థులు మళ్లీ ఒక్క చోట కలుసుకున్న అపూర్వ ఘడియ గిద్దలూరు సెయింట్ పాల్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బి.ఎడ్ 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉదయం 9 గంటలకు ఉల్లాసంగా ఆత్మీయ ఆలింగనాలతో, స్వాగత సత్కారాలతో ప్రారంభమై, సాయంత్రం 6 గంటల వరకు జ్ఞాపకాల మేళవింపుగా సాగింది. 25 సంవత్సరాల అనంతరం జరిగిన ఈ రీయూనియన్ పండుగకు పూర్వ విద్యార్థి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా, ప్రిన్సిపాల్ డాక్టర్ రీటా సుగుణ సుందరి ముఖ్య అతిథిగా విచ్చేసి తన స్ఫూర్తిదాయక సందేశంతో అందరి హృదయాలను తాకారు. మాజీ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు ఆశలత, శ్రీనివాసరెడ్డి, శోభన్ బాబు, బాబురావులు పూర్వ విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ జీవితానికి దిశానిర్దేశం చేసే విలువలపై ప్రబోధించారు. కళాశాల కరస్పాండెంట్ గోన ఆశీర్వాదం మొబైల్ ద్వార తన సందేశాన్ని అందిస్తూ శుభాకాంక్షలను తెలిపారు.



# పహల్గామ్ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 26**

పహల్గామ్ ఉగ్ర దాడి అనాగరికము మరియు హేయమైనచర్యగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రనాధ రెడ్డి పేర్కొన్నారు శనివారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ మానవాళి శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెంది నాగరిక జీవతము వైపు పయనిస్తూన్న సమయములో ఇలాంటి అమానవీయ చర్యలు, మనిషి తోటిమానవును చంపడము రాక్షస చర్యగా భావించ వలసియున్నది. ఇలాంటి చర్యలకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. తోటి మానవుని చంపే హక్క మానవునిక లేదని ఇస్లాం మతము బొదిస్తున్నదని. దీనిని ఉగ్రవాద చర్యగానే చూడాలని వారు ఏమతము వారైన శిక్షించవలిసి నదేనని మనది ప్రపంచానికి శాంతి సందేశము. నందించిన బుద్ధుడు జన్మించిన దేశమని కాని తప్పు చేసిన వారిని మన జోలికి వచ్చిన వారిని సమైక్యముగా శిక్షించాలని రవీంద్రనాధ రెడ్డి అన్నారు . ఈకార్యక్రమంలో సూరే కొండయ్య . ఎమ్ భాస్కరరెడ్డి, బాలంకి రెడ్డి, కాశీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన కోటపాటి జనార్దన్ రావు, యారవ



**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్ 26.**

మే 10 వ తేదీ విజయవాడలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి అందజేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, గల్లా చెన్నయ్య, కోటపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



**గిద్దలూరు,పెన్ పవర్,ఏప్రిల్ 26**

'చదవడం మాకిష్టం' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28 వతేదీ సోమవారం నుంచి జూన్ నెల 6వ తేదీ వరకు గిద్దలూరు పట్టణంలోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకులు ఎన్.ఎం ప్రసన్న కుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ నిర్ణీత వేళల ప్రకారం ఉదయం 8.00 గంటల నుంచి 8.30 గంటల వరకు కథల పఠనం-శ్రవణం,8.30 గంటల నుంచి 10 గంటల వరకు వ్యాయామం, క్రీడలు,10 నిమిషాల బ్రేక్ అనంతరం 10.10 గంటల నుంచి 10.30 వరకు పుస్తక సమీక్ష,10.30 నుంచి 11.00 గంటల వరకు కథలు చెప్పడం నాకిష్టం,11 గంటల నుంచి12గంటల వరకు డ్రాయింగ్, పెయింటింగ్ వంటి కళలు, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యక్రమాలు ఉంటాయి. విద్యార్థులను ఈ శిక్షణకు పంపి ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు స్వచ్ఛంద ఔత్సాహికులు ముందుకు రావాలని గ్రంథ పాలకులు కోరారు.

# బర్లీ పొగాకు రైతులసమస్యల్ని ప్రభుత్వం పరిష్కరిస్తుంది

### పొగాకు రైతుల సమస్యలపై తనను కలిసిన వ్యవసాయ, రైతు సంఘాల నేతలతో ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 26 :**
బర్లీ పొగాకు రైతుల సమస్యల్ని అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, పొగాకు కొనుగోలుకు ఉన్న అడ్డంకులు, ఇతర అంశాలపై ప్రభుత్వం సంబంధిత అధికారులు, విభాగాలతో సంప్రదింపులు జరుపుతోందని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. బర్లీ పొగాకు రైతుల ఇబ్బందులను తెలియచేస్తూ నియోజకవర్గ వ్యవసాయ, రైతు సంఘాల నాయకులు శనివారం ప్రత్తిపాటికి వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలో బర్లీ పొగాకు సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంటదిగుబడి బాగానే ఉన్నా ఉత్పత్తులు కొనేవారు లేక సాగుదారులు బోరుమంటున్నారని, సమస్య పరిష్కారంపై ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని రైతుసంఘం నేతలు మాజీమంత్రిని కోరారు. వారు చెప్పింది సావధానంగా విన్న ప్రత్తిపాటి, సమస్య తీవ్రత, రైతుల ఇబ్బందులు తనకు తెలుసునని, వాటిగురించి గతంలోనే ప్రభుత్వానికి తెలియచేయడం జరిగిందన్నారు. పొగాకు కంపెనీలు రైతుల్ని నమ్మించి మోసగించాయని, వాటి పనితీరుపై కూడా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశానని ప్రత్తిపాటి సంఘనాయకులకు చెప్పారు. సమస్యపై వ్యవసాయమంత్రితో, ముఖ్యమంత్రితో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన వారితో చెప్పారు. రైతులు, వ్యవసాయసంఘాల నేతలు, రాజకీయపార్టీల నాయకులు ఒక కమిటీగా ఏర్పడి, సమస్య తీవ్రతను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళదామని ప్రత్తిపాటి సూచించారు. మాజీమంత్రికి వినతిపత్రం ఇచ్చినవారిలో కొల్లా రాజమోహన్ రావు, సిపిఐ, సీపీఎం, రైతు నాయకులు తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి..







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 26 :**
చిలకలూరిపేట : పట్టణంలోనీ స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. చౌత్రా కూడలిలోని కల్యాణమండపం వద్ద శనివారం ఉదయం చలివేంద్రాన్ని ప్రారంభించి, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండల తీవ్రతతో అల్లాడిపోతున్న పేద ప్రజల ఆకలి, దాహార్తి తీర్చేందుకు దాతలు తమ వంతుగా సహాయసహాకారాలు అందించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, అర్వపల్లి సురేష్, చేవూరి కృష్ణమూర్తి, రాజీవ్, మద్ది అప్పారావు, అమరా రమాదేవి, కనమర్లపూడి లక్ష్మి తిరుమల, ప్రమీల, కనమర్లపూడి రమేష్, కొత్త కోటేశ్వరరావు, రాచుమల్లు సూర్యరావు, అమరా మణికుమార్, తదితరులున్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ఒప్పిచర్ల విద్యార్థినికి లక్ష రూపాయలు బహుమతి అందజేసిన అలివ్ స్వీట్స్ సంస్థ అధినేత దొరరాజు

### హైదరాబాద్ లో విద్యార్థిని పావనిచంద్రికకు లక్ష రూపాయలు చెక్‌ను అందజేసిన దొరరాజు




**పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 26**
ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన అంగడి. పావనిచంద్రిక అనే విద్యార్థిని 600 మార్కులకు గాను 598 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మొదటి ర్యాంక్ సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన ఒప్పిచర్ల విద్యార్థిని అంగడి. పావనిచంద్రికకు హైదరాబాద్ కు చెందిన అలివ్ స్వీట్స్ అధినేత దొరరాజు లక్ష రూపాయలు బహుమతిని విద్యార్థినికి అందజేశారు. సుమన్ టీవీ ఆధ్వర్యంలో ప్రముఖ ఆడిటర్ అప్పికట్ల. శ్రీనివాస్ సీతరం గారి చొరవతో ఈ బహుమతి అందించడం జరిగింది. రానున్న రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ఈ ప్రోత్సాహక బహుమతి అందజేసినట్లు దొరరాజు తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ

**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 26**
చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద ఉచిత మజ్జిగ చాలివేంద్రాన్ని ప్రారంభించిన ఒకటవ పట్టణ సి ఐ సూరేపల్లి సుబ్బారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాకర్స్ అసోసియేషన్ ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రయాణీకులకు,ఆటోలో ప్రయాణించేవారికి,పాదచారులకు వేసవి దాహం తీర్చడం అందులోనూ మజ్జిగ పంపిణీ చేయడం అభినందించదగిన విషయమని ఇదేవిధంగా ప్రజలకు ఉపయోగపడే సేవాకార్యక్రమాలు చేయాలని మనఃపూర్వకంగా ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోలుదాసు రామకృష్ణ,చారుగుళ్ల గురుప్రసాద్,గ్రంధి నారాయణమూర్తి,శీరామ్ రమేష్,శుభాషిణి తదితరులు పాల్గొన్నారు.







# కొండబట్లవారిపాలెం ఎస్సీ కాలనీ కూరపాటి రోషిని గవర్నమెంట్ బ్యాక్ జాబ్

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్26:**
బాపట్ల మండలం కొండబట్లవారిపాలెం ఎస్సీ కాలనీ కూరపాటి రోషిని గవర్నమెంట్ బ్యాక్ జాబ్ కొండబట్లవారిపాలెం గ్రామపంచాయతీ లోని ఎస్సీ కాలనీలో నివాసముంటున్న జంగం కిరణ్ భార్య అయినా కూరపాటి రోషిని ఇటీవల రాసిన బ్యాంకు ఎగ్జామ్లో క్వాలిఫై అయి బ్యాంకు ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారు. కొండబట్లవారిపాలెం ఎస్సీ కాలనీలో 50 సంవత్సరాల నుంచి ఇంతవరకు ఏ ఒక్కరికి బ్యాంకు ఉద్యోగం వచ్చిన దాఖలు లేవు కష్టపడి చదివి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొనే ఈరోజు ఉన్నత స్థాయికి ఎదగడానికి తోడ్పడిన నా భర్త జంగం కిరణ్ (ఏఆర్ కానిస్టేబుల్) ఆయన ప్రోత్సాహం వల్లే ఈరోజు నేను ఈ స్థాయికి ఎదగటానికి కారణమైందని సంతోషాన్ని వ్యక్తపరిచారు కూరపాటి రోషిని (బిటెక్) చదువుకుని ఎన్నో సంవత్సరాలు నిరుద్యోగినిగా ఉండి ఎంతో కష్టపడి రాత్రి అనకా పగలనకా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఇంట్లో కుటుంబాన్ని పోషించుకుంటూ ఈరోజు గవర్నమెంట్ ఉద్యోగం సాధించడం అనేది ఎంతో గర్వకారణంగా ఉందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు నాకు ప్రతి విషయంలోనూ తోడుండి ముందుకు నడిపించిన నా భర్తకు నా కుటుంబ సభ్యులకు నేనెప్పుడూ కృతజ్ఞతలు కలిగి ఉంటానని కూరపాటి రోషిని తెలియజేసింది.



# జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన చీరాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులు

### చీరాల డిఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో జరిగిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో పాల్గొన్న150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది

### సరైన ధ్రువపత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను స్వాదీనం.

### నాటుసారా తయారీకి పులియబెట్టిన 5000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం








**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 26**
జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి మోయిన్ ఆధ్వర్యంలో చీరల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీ లలో శనివారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో చీరాల వన్ టౌన్, టూ టౌన్, రూరల్, ఇంకొల్లు, అద్దంకి సర్కిల్ సిఐలు, చీరాల వన్ టౌన్, టూ టౌన్, ఈపూరుపాలెం, వేటపాలెం, ఇంకొల్లు, మేదరమెట్ల ఎస్సైలు సబ్ డివిజన్ పరిధిలోని 150 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నాటు సారా ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ లో సరైన ధ్రువపత్రాలు లేని 33 అనుమానిత ద్విచక్ర వాహనాలు, ఆరు ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. భూమి లోపల గుంతలు తీసి డ్రమ్ములలో పూడ్చిపెట్టిన 5,000 లీటర్ల బెల్లపు ఊటను వెలికి తీసి ధ్వంసం చేయడం జరిగింది. నాటుసారా తయారీకి బెల్లపు ఊటను నిల్వ ఉంచిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చీరాల డిఎస్పి మోయిన్ మాట్లాడుతూ కొందరు చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు వారి కార్యకలాపాలకు చీరాలలోని రామ్ నగర్, న్యూ కాలనీ ప్రాంతాలను ఆవాసాలుగా చేసుకోవచ్చుననే అనుమానంతో శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. 5,000 లీటర్ల బెల్లపు ఊటను ద్వాంసం చేసి, సరైన ధ్రువపత్రాలు లేని 39 వాహనాలను సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, నాటు సారా తయారీ చేసినా, కలిగి ఉన్న గంజాయి ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడుతున్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా నాటు సారా తయారి విక్రయాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబందించిన సమాచారం తెలిసిన యడల వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ (లేదా) డయల్ 112/100 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## కొమ్మలపాడులో ఘనంగా ఖాదర్ మస్తాన్ 122వ ఉరుసు







**పెన్ పవర్ ఏప్రిల్ 26, అద్దంకి**
నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలో ఖాదర్ మస్తాన్ అలీషా, దరియా హుస్సేన్ అలీసా, ఖాసింసా అలీ ఖాదర్ ల 122వ ఉరుసు ఆరాధనోత్సవ కార్యక్రమం 26, 27 తేదీలలో ఉరుసు కార్యక్రమం జరుగుతుందన్నారు. మొదటి రోజు శనివారం గందోత్సవం, నైవేద్యం కార్యక్రమం లను ఘనంగా నిర్వహించారు.

## వేటపాలెంలో మమ్మురంగా వాహనాల తనిఖీ

**వేటపాలెం,పెన్ పవర్,ఏప్రిల్ 26**
నేర నిరోధక చర్యల్లో భాగంగా చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు శనివారం ముమ్మురంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో కాపుగాసి అ మార్గంలో వచ్చే వాహనాలన్నిటిని ఆయన సోదా చేశారు. అలాగే ఆయా వాహనాల అనుమతి పత్రాలను ఆయన పరిశీలించారు. సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాహనదారులు సరైన అనుమతి పత్రాలతో ప్రయాణాలు చేయాలన్నారు.








## చిన్నాపురం పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తిన చెరువుల త్రవ్వకాలు. చోద్యం చూస్తున్న రెవిన్యూ యంత్రాంగం..!










**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,మచిలీపట్నం,ఏప్రిల్, 26:**
మచిలీపట్నం మండల పరిధిలోని చిన్నాపురం పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున చెరువుల త్రవ్వకాలు జరుగుతున్న సంబంధించిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెరువులు త్రవాళి అంటే వ్యవసాయ శాఖ రెవెన్యూ మత్స్యశాఖ లతోపాటు ఆయా ప్రాంతాల్లోనే రైతుల అనుమతులు తీసుకుని త్రవ్వకాలు చేపట్టాలి కానీ ఆయా శాఖల అనుమతులు ఆయా ప్రాంతాల్లోనే రైతుల అనుమతులు ఉన్నాయో లేవో కానీ పెద్ద ఎత్తున చెరువుల త్రవ్వకాలు పొక్లేన్ల సహాయముతో చేపడుతున్నారు. తన పొలములో రైతు గుప్పెడు మట్టి తీయాలన్నా అక్కడ నుండి ఇతర ప్రాంతాలకు లేక తన ఇంటికి తీసుకువెళ్లాలన్నా రెవిన్యూ యంత్రాంగం అనుమతి తీసుకోవలసి ఉంది.అలా తీసుకోకుండా త్రవ్వకాలు చేపడితే క్షణాల మీద అధికార యంత్రాంగం అక్కడకు చేరుకుని హడావుడి చేయడం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇలానే అనేక ప్రాంతాలలో గతంలో జరిగిన విషయం అందరికీ తెలిసిందే కానీ ఇప్పుడు అనుమతులు ఉన్నది లేనిది దేవుడికి తెలియాలే కానీ పెద్ద ఎత్తున త్రవ్వకాలు చేపట్టి మట్టిని తరలిస్తున్నారు. అదే మని అధికారులను అడిగే ప్రయత్నం మీడియా చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయని పరిస్థితి ఎదురవుతుంది. ప్రభుత్వ అధికారులు ఫోన్ చేసిన వెంటనే లిఫ్ట్ చేసి మాట్లాడడం సమాధానం ఇవ్వడం జరగవలసి ఉంది. కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా అధికారులు సమాధానం చెప్పటానికి ఇష్టపడటం లేదు మచిలీపట్నం మండల పరిధిలోని చిన్నాపురం అయ్యప్ప స్వామి దేవాలయం ఆపోజిట్ లో పెద్ద ఎత్తున చెరువుల తవ్వకాలు గత రోజు కొన్ని రోజుల నుండి చేపడుతున్నారు. కానీ రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తే అది మా పరిధి కాదు అని సమాధానం చెబుతూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. కానీ చల్లపల్లి మండల పరిధిలోది అని చల్లపల్లి మండల అధికారులను అడిగితే అది మా పరిధిలోది కాదు మాకు సంబంధం లేదు అని సమాధానం ఇస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చిన్నాపురం పరిసర ప్రాంతాలలో జరుగుతున్న చెరువుల త్రవ్వకాలను విచారించి చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం..

మరిన్ని వివరాలు " పెన్ పవర్ " సంచికలో...

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

### రాయితీలు, యంత్ర పరికరాలు, ఎరువులు, విత్తనాలు

# రైతులకు సకాలంలో అందించండి

సాగుకి ముందే భూసార పరీక్షలు పూర్తిచేసి, రైతులకు కార్డులు అందించండి : ప్రత్తిపాటి.
వేసవిలో అపరాల సాగు ప్రోత్సహించి ఉత్పత్తులకు గిట్టుబాటుధర అందించండి : ప్రత్తిపాటి.
స్థానిక వ్యవసాయసిబ్బందితో సమీక్ష నిర్వహించిన మాజీమంత్రి






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 26 :**
ఖరీఫ్ సాగు ప్రారంభమయ్యేలోపు భూసారపరీక్షలు పూర్తిచేసి, భూములకు సంబంధించిన పూర్తిసమాచారంతో రైతాంగానికి కార్డులు అందించాలని, వేసవిలో ఉద్యానపంటలు, అపరాల సాగును ప్రోత్సహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయ సిబ్బందికి సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ శాఖాధికారులు, రైతుసేవా కేంద్రాల సిబ్బందితో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కూటమిప్రభుత్వం వచ్చినప్పటినుంచి రైతులకు ప్రభుత్వపరంగా అందిన సబ్సిడీలు, వ్యవసాయ పరికరాలు, యంత్రసామగ్రి, ఇతరత్రా సాయానికి సంబంధించిన వివరాలపై మాజీమంత్రి సిబ్బందిని ప్రశ్నించారు. అన్నిగ్రామాల్లో భూసార పరీక్షలు పూర్తిచేసి, సేంద్రియ వ్యవసాయానికి అనువైన నేలల్లో జీరో ఫార్మింగ్ ను ప్రోత్సహించాలని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వం నుంచి అందే యాంత్రీకరణ పరికరాలు, వివిధరకాల పనిముట్లు, తైవాన్ స్ప్రేయర్ల కోసం రైతులు అందించిన దరఖాస్తులన్నీ వెంటనే క్లియర్ చేయాలని, అరత ఉన్న ప్రతి రైతుకు తాను కోరినవి అందేలా చూడాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఇప్పటికే ఎక్కువ మంది రైతులకు యంత్రసామగ్రి, ఇతర పరికరాలు అందించినట్టు వ్యవసాయ సిబ్బంది ప్రత్తిపాటికి తెలిపారు. సీసీఐ కేంద్రాల ద్వారా జరిగే పత్తికొనుగోళ్లు పంటపూర్తయ్యేవరకు కొనసాగేలా చూడాలని, ఏ ఒక్కరైతువద్ద పత్తినిల్వలు లేకుండా గిట్టుబాటు ధరకు కొనాలని మాజీమంత్రి చెప్పారు. వాణిజ్యపంటలు వేసే రైతులు ఎక్కువ పెట్టుబడులతో నష్టపోతున్నారని, ఖర్చుతగ్గించేలా వారిని చైతన్యపరచాలన్నారు. మిరప, పొగాకు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా వ్యవసాయశాఖ ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని, రైతులకు నష్టం లేకుండా అన్నిచర్యలు చేపట్టాల్సిన బాధ్యత వ్యవసాయ సిబ్బందిపై ఉందని ప్రత్తిపాటి తెలిపారు. వాణిజ్యపంటల సాగు నుంచి రైతుల్ని తక్కువఖర్చుతో ఎక్కువ దిగుబడి అందించే పంటలవైపు మళ్లించాలన్నారు. ఈ క్రాప్ నమోదు సకాలంలో పూర్తిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల్ని సిబ్బంది తమ అనుభవం, పనితీరుదో అధిగమించాలని మాజీమంత్రి సూచించారు. సబ్సిడీ విత్తనాలు, ఎరువులు తక్షణమే సిద్ధం చేసుకోవాలని, వర్షాలు మొదలయ్యాక రైతాంగానికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల ఏర్పాటుపై రైతులకు అవగాహన కల్పించాలని, నియోజకవర్గంలోని కొన్నిగ్రామాల్లో ఉన్న సారవంతమైన భూముల్ని అందుకు వినియోగించాలని ప్రత్తిపాటి వ్యవసాయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, గట్టినేని రమేష్ , తుపాకుల అప్పారావు, ఏవో లు, అధికారులు పాల్గొన్నారు.

# ఐక్యతతో మన హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలి




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 26:**
సనాతన ధర్మ పరిరక్షణలో అర్చక పురోహితుల పాత్ర పై మచిలీపట్నం రాబర్ట్ సన్ పేట రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం హిందూ జనసంఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, మన ధర్మము, ఆచార్య వ్యవహారాలు తదితర విషయాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన హిందూ జనసంఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, బ్రహ్మశ్రీ విస్సావజల లక్ష్మీ నరసింహ మూర్తి మాట్లాడుతూ కులాలకు అతీతంగా హిందువులంతా బంధువుల మేనని గ్రహించి అందరం ఒకటిగా ఐక్యతతో మన హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలి అన్నారు. అర్చక పురోహితులు వారి గురుస్థానాన్ని అనుసరించి సమాజం పట్ల బాధ్యతతో ధర్మ పరిరక్షణార్థం హిందూ బంధువులందరికీ జ్ఞాన బోధ చేయాలి అన్నారు. ఒక్కమాటలో చెప్పాలి అంటే హిందూ ధర్మ పరిరక్షణ చేయడం పురోహిత, అర్చకులకు మాత్రమే సాధ్యమైనది అన్నారు. అలాగే హిందూ ధర్మ వ్యవస్థకు అర్చక పురోహితులే దిక్కు అన్నారు. మన హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా ప్రతి దేవాలయంలో ఉదయం, సాయంకాలం విష్ణులలిత సహస్రనామములు మరియు ముఖ్యమైన ప్రవచనకర్తల యొక్క ప్రవచనాలను దేవాలయాల ద్వారా వినిపించడం విధిగా చేయాలి అన్నారు. చిన్నతనం నుండి పిల్లలకు మన హిందూ ధర్మం పట్ల ఉన్న ఆచార్య వ్యవహారాలను నేర్పుతూ సమాజంలో మన భావితరాలకు మంచి స్ఫూర్తిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పి. వి. ఫణి కుమార్, ఎం .సుబ్రహ్మణ్యం, లక్కవఝుల రామకృష్ణ శర్మ, జొన్నలగడ్డ భాస్కర శర్మ, కాను కొలను ఫణి కిరణ్ శర్మ, యల్లావఝుల వెంకట శివ ప్రసాద్ శర్మ ,యల్లావఝుల వీరు వేంకట సాయి కృష్ణ శర్మ, పి. హరినాథ శర్మ, ఇటికల చంద్రశేఖర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వం ఎంపి బాలశౌరి..!



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 26:**
ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భ్రుతి 10 వేల నుండి 20 వేలకు పెంచుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ముదావహమని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు అంటే 61 రోజులపాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా ఇంటికే పరిమితం కావలసి ఉంటుందని, ఆ సమయంలో మత్స్యకారుల జీవనం కోసం, కుటుంబాలకు ఇచ్చే భ్రుతి ని రెట్టింపు చేస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకార కుటుంబాలకు లబ్ది చేకురుస్తున్నారని అయన అన్నారు. కృష్ణా జిల్లాలో మొత్తం 13077 మంది మత్స్యకార కుటుంబాలకు 26.15 కోట్లు ఈరోజున జమచేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా, మత్యాకరులకు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో 20 వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తం గా మొత్తం 258 కోట్లు జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లలో చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే 2014-19 మధ్య కాలంలో మత్స్యకారులకు వలలు, పడవలు ఐస్ బాక్సులు రాయితీలపై ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సి ఎస్ ఆర్ నిధులతో నాగాయలంక మండలం గుల్లల మొదలో 6 కోట్ల రూపాయల వ్యయంతో జెట్టిల నిర్మాణం, ఫిష్ డ్రై ప్లాట్ ఫారంలు. ఆరోగ్య కేంద్రం, రెండు పెద్ద మర పడవలు, చేపల రవాణా నిమిత్తం ఒక వాహనం తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఇప్పటికే ఒంజీసీ వంటి సంస్థల సహకారంతో మత్స్యకారులకు ఐస్ బాక్సులు అందచేశామని తెలిపారు. చేపల వేట సమయంలో మత్స్యకారులు మరణిస్తే 10 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నారని, వేటకు వెళ్ళే మర పడవలకు 3 వేల లీటర్లు,( మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున ) లీటర్ కు 9 రూపాయల చొప్పున డీజల్ రాయితీ ఇస్తున్నారని అన్నారు. మత్స్యకారులు ఎక్కువగా ఉండే మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో అవనిగడ్డ నియోజక వర్గంలో నాగాయలంక, కోడూరు మండలాలు, పెడన నియోజక వర్గంలో పెడన, బంటుమిల్లి, కృతివెన్ను మండలాల లోని మత్స్యకారులు ఇలాంటి ప్రభుత్వ చర్యల వలన ఆర్థికంగా నిలదొక్కు కుంటారని ఎంపి బాలశౌరి వివరించారు.




# ప్రమాదం చెప్పి రాదు!

## మనమే అప్రమత్తంగా ఉండాలి..!! - మెరైన్ పోలీస్.




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 26:**
మచిలీపట్నం మండలం, మంగినపూడి బీచ్ నందు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.మచిలీపట్నం మండలం, మంగినపూడి బీచ్ నందు వేసవికాలం కావడం వలన వాతావరణంలో పలు మార్పులు జరిగి, సముద్రం లో సుడిగుండాలు ఏర్పడుతున్నాయి, దాని కారణంగా బీచ్ నందు పెద్ద పెద్ద గోతులు పెద్ద నాలి ఏర్పడినది (మంగినపూడి నుండి గిరిపురం వైపుగా)ఇందువలన బీచ్ కీ వచ్చే సందర్శకుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఎవరికీ ఎటువంటి ప్రాణహాని జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా కృష్ణా జిల్లా మెరైన్ పోలీస్ విభాగ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాలి పడిన ప్రాంతంలో ప్రమాద హెచ్చరిక బోర్డులు, సిబ్బందికీ లైఫ్ జాకెట్, లైఫ్ బోయ పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ద్వారా సందర్శకులకు తెలియజేస్తూ ప్రత్యేక పహారా ఏర్పాటు చేయడం జరిగింది. సముద్ర స్నానములకు వచ్చిన సందర్శకులకు విహారయాత్రకు వచ్చిన వారు వినోదం పొందాలి గాని విషాదాన్ని కాదు అని ప్రత్యేకించి యువత కన్నవారికి కడుపుకోత మిగిల్చవద్దని అత్యుత్సాహం ప్రాణాల మీదకు వస్తుందని, ఎవరికి వ్యక్తిగత శ్రద్ధ చూపించి, పిల్లలు, వాహనాలు, డబ్బు బంగారం గుర్తు తెలియని వ్యక్తులకు అప్పగించరాదు. అని తెలియజేసినారు. ఈ కార్యక్రమమునకు గిలకలదిండి ఇన్స్పెక్టర్ కే.వంశీకృష్ణ, ఎస్ఐ లు వి.జె.చంద్ర బోస్, పరింకాయల.మురళీకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వైసీపీ గ్రీవెన్స్ సెల్ సెక్రెటరీగా గట్లా నియామకం



**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్ 26.**

పామూరు మండల వైసిపి సీనియర్ నాయకులు గట్లా విజయభాస్కర్ రెడ్డి ని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రెటరీ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గట్ల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు, కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ లకు గట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కనిగిరి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మరియు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తానని గట్ల విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. నా నియామకానికి సహకరించి పామూరు మండల వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గట్ల విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.

## శీలంవారిపల్లిలో రైతులకు జీవన ఎరువులు పంపిణీ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 26**

రైతులు జీవన ఎరువులు వాడడం వలన పంటలు అధిక ఉత్పత్తిని సాధిస్తాయని యన్ ఎస్ ఎస్ ఇన్చార్జ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ పి శ్రీవిద్య అన్నారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో భాగంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎరువులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం శీలంవారిపల్లి గ్రామంలోని రైతులకు ఉచితంగా జీవన ప్రక్రియ సాదకాలు,వానపాము ఎరువులు పంపిణీ చేశారు. ఈ ఎరువులు వాడడం వలన నాణ్యమైన పంటలకు దిగుబడి సాధించి అధిక ఉత్పత్తిని సాధిస్తాయని రైతులకు శ్రీవిద్య సూచించారు. అదేవిధంగా చీడ పురుగులు నివారణకు ఉపయోగ పడుతాయని తెలిపారు.

## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు


### - అదనపు జిల్లా న్యాయమూర్తి రాజ్యలక్ష్మి

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 26**

చిన్నతనం నుండే విలువలతో కూడిన విద్య క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహించ్చని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం ఒంగోలు పట్టణంలోని బాల సదన్ సందర్శించిన న్యాయమూర్తి అక్కడ విద్యార్థులకు అందుతున్న వసతి, భోజన సదుపాయాలను పరిశీలించారు. సంబంధిత దస్త్రాలు, కార్యాలయ నిర్వహణ పరిశీలించారు. మరింత మెరుగైన సదుపాయాల కోసం, వసతుల కోసం మెరుగైన సూచనలు అందించారు. చట్టపరంగా విద్యార్థులకు అవసరమైన న్యాయ సహాయాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తుందని తెలిపారు. తదనంతరం న్యాయమూర్తి సిసి గృహాన్ని సందర్శించి అక్కడ నవజాత శిశువుల యొక్క యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ హేమలత, జూనియర్ సివిల్ న్యాయమూర్తి కే. నికిత, పిల్లల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్ పాల్గొన్నారు.



# డాక్టర్ ఉమాచంద్ హాస్పిటల్స్‌లో రక్తదాన శిబిరం





**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 26**

వేసవికాల రక్తకొరతను నివారించేందుకు తమ ఆసుపత్రి సిబ్బంది ముందుకు వచ్చినట్లు డాక్టర్ ఉమాచంద్ తెలిపారు. శనివారం డాక్టర్ ఉమాచంద్ హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈరోజు శిబిరాన్ని తన రక్తదానంతో డాక్టర్ ఉమాచంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో అన్నీ రక్తకేంద్రాలలో రక్తకొరత ఏర్పడుతుందని ఆయన అన్నారు. విద్యాసంస్థలకు సెలవులు మరియు ఇతర కారణాల వలన రక్తకొరత ఏర్పడుతుందని, అందువలన తలసేమియా బాధిత చిన్నారులతో పాటు, ప్రసవించే తల్లులు, రోడ్డు ప్రమాదాబాధితులు ఇబ్బందులకు గురవుతారని, ఆ రక్తకొరతను నివారించేందుకు తాము సైతం ముందుకువచ్చి శిబిరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ, కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తలసేమియా ఆసుపత్రిలో దాదాపు ప్రతిరోజూ రక్తలేమితో ఉన్న చిన్నారులకు ఉచితంగా వైద్యుల పర్యవేక్షణలో రక్తం ఎక్కిస్తున్నామని అన్నారు. కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐయంఏ ) సహకారంతో వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారని అన్నారు. వేసవితాపాన్ని సైతం లెక్కజేయకుండా రక్తకేంద్రాలలో రక్తకొరతను నివారించేందుకు ముందుకు వస్తున్న రక్తదాతలను ఆయన అభినందించారు. ఈ శిబిరంలో 44మంది రక్తదానం చేయగా, రాజీవ్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేఘనాధ్ , రెడ్ క్రాస్ కోశాధికారి అరికట్ల మధుసూదన్ రావు కూడా రక్తదానం చేసి రక్తదాతలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఫయాజ్, పిఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఏ మధుసూదన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మైమరపించిన వీణా వాదనం

### భక్తులను తన్మయులను చేసిన మద్దులూరి లక్ష్మీ వసుంధర బృందం






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 26**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం సాయంత్రం ఒంగోలుకు చెందిన లలితా గాయత్రి సంగీత నిలయం కళాకారులు మద్దులూరి లక్ష్మీ వసుంధర బృందం తమ వీణా వాదనం సంగీత ప్రదర్శనతో భక్తులను కళాభిమానులను తన్మయులను చేయడంతో పాటు మైమరపింప చేసారు. ముద్దుగారే యశోద, చక్కటి తల్లికి చాంగు భళా,అదివో అల్లదివో వంటి తాళ్లపాక అన్నమాచార్యులు విరచిత సంకీర్తనలతో పాటు పాహి రామా ప్రభో వంటి పలు భక్తిరస సంకీర్తనలను వీణలపై సుతారంగా పలికించి వీణా వాదనంలో తమ ప్రజ్ఞను రుజువు చేసి కళాభిమానుల అభినందనలను అందుకున్నారు. చక్కటి వీణా వాదనం సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులను పలువురు అభినందించారు. వీణా వాదనం సంగీత కళాకారులు మద్దులూరి లక్ష్మీ వసుంధర, ఎన్ జీ ప్రవల్లిక, ఎం మానసి లను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి , ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు , ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ అభినందించడంతో పాటు ఘనంగా సత్కరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు సంగీతాభిమానులు హాజరయ్యారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేశారు.


## ఉగ్రవాదుల కాల్పులను ఖండిస్తూ కొవ్వొత్తుల నిరసన



**కావలి పెన్ పవర్- ఏప్రిల్ 26**

జమ్మూ కాశ్మీర్ పాహాల్గం లో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో 28 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని ఖండిస్తూ శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉదయగిరి రోడ్డు సెంటర్ అంబేద్కర్ బొమ్మ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో పర్యాటకులు 28 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. ఈ కాల్పులలో కావలి పట్టణానికి చెందిన మధుసూదన్ చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని భారత కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాద దాడులను అణిచివేసే చర్యలు చేపట్టాలని కాల్పులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరలా ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని చనిపోయిన వారి కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.యస్. యు. మాజీ నాయకులు కరవది భాస్కర్, సిపిఎం పార్టీ నాయకులు వై కృష్ణమోహన్, బి రమణయ్య, ప్రజాసంఘాల నాయకులు మధు, పి వెంకటేశ్వర్లు, మేడ వెంకటేశ్వర్లు తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొట్టే దామోదర్‌ను అభినందించిన గ్రామస్తులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 26**

దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిబుల్ ఐటీల్లో బిఈ, బీటెక్ కోర్సులో ప్రవేశ ల కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 546 ర్యాంకు సాధించి కొట్టే దామోదర్ నాయుడు ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా శీలంవారిపల్లి గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శీలంవారిపల్లి గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల నుండి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులచే మన్ననలు పొందారు. ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షల్లో విజేతగా నిలుస్తూ వచ్చి అనంతరం ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజీలో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జేఈఈ మెయిన్స్ పరీక్షలు రాసి 300 మార్కులు గాను 218 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 546 ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తండ్రి కొట్టే సుభాష్ షాపులో పనిచేస్తారు తల్లి కొట్టే ప్రసర్ణ అంగన్వాడి ఆయాగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కుమారుడిని చదువుకు వెనుకంజ వేయకుండా వచ్చే జీతాలతో చదివిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. శీలంవారిపల్లి లో నివాసముంటున్న తల్లిదండ్రుల ఆనందానికి అవధులులేవు. పాఠశాల స్థాయి నుంచి అత్యుత్తమ మార్కులు ర్యాంకులు సాధించడం అలవాటుగా మార్చుకున్న కుమారుడు జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకు సాధించడం ద్వారా కంప్యూటర్ ఇంజనీరింగ్ పూర్తి చేసి మంచి ఉద్యోగం సాధించాలని కోరుకుంటున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, స్థానికులు అభినందించారు.

# అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ముత్తుముల

### గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందేలా చూడాలి

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 26**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఎంపీడీఓలు, ఆర్ డబ్ల్యూ ఎస్ , వ్యవసాయ అధికారులతో సమావేశమయ్యారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, సబ్సిడీ పై అందించే వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు, సబ్సిడీ విత్తనాల పంపిణి వంటి అంశాల పై చర్చించారు. బీసీ, ఎస్సి కార్పొరేషన్ లోన్ల మంజూరులో నిర్ణిత సమయానికి టార్గెట్ ను చేరుకోవాలని, ఎస్సి కార్పొరేషన్ లోన్లు కేటాయించిన యూనిట్లు ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకొనేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వేసవి కాలం కావటంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని, త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీడీఓలు, ఆర్ డబ్ల్యూస్ అధికారులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 26**

జమ్ము కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి ఖండిస్తూ కనిగిరిలో సీపీఎం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా సీపీఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు మాట్లాడుతూ ఉగ్రవాద సంస్థలను దేశ నుంచి తరమికొట్టాలని కోరారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళి అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు. టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి చేయడం సరికాదని అన్నారు. శాంతియుత వాతావరణం నెలకొనెలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ కే




బషీర్, ప్రసన్న, శాంత కుమారి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## 22వ వివాహ వార్షికోత్సవము సందర్భంగా 19 వ సారి రక్తధానం చేసిన నాగరాజు



**కావలి పెన్ పవర్ – ఏప్రిల్ 26**

హ్యాపీ సేవా సంస్థ లో క్రియాశీలక సభ్యులు మారుబోయిన నాగరాజు, శ్రీమతి నీలిమ 22వ వివాహ వార్షికోత్సవము సందర్భంగా రెడ్ క్రాస్ భవనం నందు 19వ సారి స్వచ్ఛందముగ రక్తధానం చేశారు. అలాగే నాగరాజుకు ప్రియమిత్రులు, హ్యాపీ సేవా సంస్ట ఉపాధక్షులు విజయ్ దేవరకొండ 12వ సారి స్వచ్ఛందంగ రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భముగా హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్. బాష,అధ్యక్షులు సయ్యద్ ఘని బాష మాట్లాడుతూ ఈ రోజు మా సంస్థలో ముఖ్యమైన సేవా తత్పరులు మారుబోయిన నాగరాజు శ్రీమతి నీలిమ పెండ్లి రోజున రక్త దానం చేయడం చాలా సంతోషంగ ఉన్నదని అన్నారు. ఆ దంపతులకు మా సంస్థ ద్వారా హార్ధిక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామని, అలాగే విజయ్ దేవరకొండ ఎంతో ఉత్సహంగ ఇష్టంగ ముందుకు వచ్చి మిత్రునికి సంఘీభావంగ హ్యాపీ సేవా సంస్థకు ప్రేమాభిమానిగా రక్త దానం చేయడం చాలా ఆనందకరమైన విషయం అని తెలిపారు. మాకు అన్నివిధముల సహకరించిన రెడ్ క్రాస్ నిర్వహకులకు ధన్యవాదములు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జాగో సేవా సంస్థషేక్ జమీర్, పూల చానా, భరత్ కుమార్, స్టాఫ్ నర్స్ శేషమ్మ పాల్గొన్నారు.

## విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు.



**కావలి పెన్ పవర్ – ఏప్రిల్ 26.**

కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రిన్సిపాల్ గా ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. వీరు గతంలో పీజీ సెంటర్ స్పెషల్ ఆఫీసర్ గా, ప్రిన్సిపాల్ గా, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ గా, ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా విక్రమ సింహపురి యూనివర్సిటీ లో పనిచేసారు. ప్రస్తుతం కామర్స్ విభాగానికి హెడ్ గా, కామర్స్ విభాగానికి, టూరిజం మేనేజ్మెంట్ విభాగానికి, బిఓఎస్ చైర్మన్ గా ఉన్నారు. ముప్పై సంవత్సరాల బోధన పరిశోధన అనుభవం ఉంది, 14 పుస్తకాలు మరియు వివిధ జాతీయ అంతర్జాతీయ పత్రికలలో 39 పరిశోధనా పత్రాలు ప్రచురించారు. 3 జాతీయ సెమినార్ లు ఆర్గనైజ్ చేసారు. అనేక ప్రాజెక్టు పూర్తిచేశారు.

## గ్రంథాలయంలో 28 నుండి మే 6 వరకు వేసవి విజ్ఞాన తరగతులు

**పెన్ పవర్,ఏప్రిల్ 26,అద్దంకి**

నియోజకవర్గంలోని మండల కేంద్రమైన సంతమాగులూరు లో గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన తరగతులు ఈనెల 28 నుండి మే నెల 6వ తారీకు వరకు నిర్వహించబడుతున్నట్లు గ్రంథపాలకుడు బాదం భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ విజ్ఞాన శిబిరంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాలైన విజ్ఞాన తరగతులు నిర్వహించబడుతున్నట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు.

# వేసవి సమయంలో మంచి నీటి సమస్య తలెత్తకుండా

### చూడండి-ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి సుబ్బారెడ్డి




**సీతారామపురం పెన్ పవర్-ఏప్రిల్ 26**

ప్రస్తుత వేసవికాలంలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కారణంగా మండలంలోని 14 పంచాయతీలలో ఎక్కడ మంచినీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మండల ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం నాడు మండల సర్వసభ్య సమావేశంలో చింతం రెడ్డి పద్మావతి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని తెలిపారు. ఎన్.ఆర్.ఈ.జీఎస్ పనులు జరిగే ప్రాంతాలలో కూలీలకు మంచినీరు, ముఖ్యంగా చల్లని నీరు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వృద్ధులు విశ్రాంతి తీసుకునే విధంగా తాత్కాలిక పట్ట షెల్టర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన చోట మంచినీటి చేతిపంపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడతానని తెలిపారు. వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖ ఇరు శాఖలు సమన్వయం చేసుకొని గొర్రెల కాపరులకు త్రాగునీటి తొట్లు, బర్రెల మీసేందుకు గడ్డి పెంపకం,వేసవి సమయంలో కాపరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి వివరించాలని తెలిపారు. ప్రస్తుతం మండలంలో చెరువులలో అంతో ఇంతో నీరు ఉందని ఈ నీటిని గొర్రెల కాపరులు ఏ విధంగా ఉపయోగించుకుంటే వర్షాకాలం వరకు వలసలు పోకుండా నివారించగలమే రైతులకు వివరించాలని తెలిపారు. మండలంలో ఇటీవల చేపట్టిన సిమెంట్ రోడ్లు, రచ్చ అరుగుల నిర్మాణాలు 90 శాతం వరకు పూర్తి అయ్యాయని వీటిని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. విద్యుత్ అధికారులు రచ్చ అరుగుల వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడితే గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో పర్యటించి స్థానిక ఆశ వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది, సహకారంతో వేసవి సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన ఆరోగ్య సలహాలను వివరించాలని, మట్టికుండల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంకాలం 4 గంటల వరకు అత్యవసరమైతేనే చిన్నపిల్లలు, వృద్ధులు ,బయటకు వచ్చే విధంగా సలహాలు ఇవ్వాలని తెలిపారు. అడవికి నిప్పు మానవాళికి ముక్కు అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరికి అటవీ అధికారులు తెలియజేసి వేసవికాలంలో అడవులకు నిప్పు పెట్టనీయకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు నేలటూరి శారమ్మ, పి.సీ. అల్లురు రాజు ,మండల తాసిల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో భాస్కర్, మండల విద్యాధికారి మస్తాన్వలి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పామూరులో తనిఖీలు నిర్వహించిన ఎస్ ఐ కిషోర్ బాబు

### హోటల్స్,లాడ్జి యజమానులకు తగు జాగ్రత్తలు, హెచ్చరికలు సూచించిన ఎస్సై కిషోర్ బాబు



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 26**

పామూరు పట్టణంలోని పలు హోటల్స్, లాడ్జిలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్స్, లాడ్జిలకు వచ్చే వారి వివరాలు, ఫోన్ నెంబర్, ఆధార్ నంబర్ నమోదు చేయాలని స్థానిక హోటల్ యజమానులకు ఆయన సూచించారు. ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు, గంజాయి స్మగ్లర్లు రకరకాల పేర్లు ఉదహరిస్తూ లాడ్జిలలో ఉంటున్నట్లు తనకు సమాచారం వచ్చిందని అన్నారు. అటువంటి వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా అనుమానం వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దొంగలు కూడా రకరకాల వాహనాలను వినియోగిస్తూ సంచరిస్తున్నారని అన్నారు. పట్టణ శివారులను టార్గెట్ చేసుకొని మహిళలు, వృద్దులు లక్ష్యంగా దోపిడీలకు పాల్పడుతున్నారని తెలిపారు. పట్టణంలోని అన్ని వీధులలో సిసి కెమెరాలు, ముఖ్యంగా గృహ యజమానులు గృహానికి నాలుగు వైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానం అనేది ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. 24జ7 మా పోలీసులు అందుబాటులో ఉంటారని అన్నారు.




## డ్రోన్ కెమెరాలతో జూద కార్యకలాపాలకు చెక్ పెడుతున్నా

### కృష్ణా జిల్లా పోలీసులు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 26:**

జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధరరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో జల్లెడ పడుతూ ఎక్కడికక్కడ అసాంఘిక అడ్డుకట్ట వేస్తూ, గుట్టుచప్పుడు కాకుండా జూద కార్యకలాపాలు నిర్వహిస్తే డేగ కన్నుతో పసిగడతామని హెచ్చరిస్తూ, ఎక్కడికక్కడ వారి ఆటలకు కళ్లెం వేస్తున్నారు కృష్ణా జిల్లా పోలీసులు. అందులో భాగంగా ఈరోజు పెడన పోలీస్ స్టేషన్ పరిధిలోని డీటీ పాలెం వద్ద పేకాట ఆడుతున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేయగా, పెడన ఎస్ఐ సత్యన్నారాయణ సిబ్బంది. పేకాట ఆడుతూ ఉన్న వారిని గుర్తించి, వారిపై మెరుపు దాడి చేసి, 5 మందిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 2220/- నగదును స్వాధీనం చేసుకున్నారు. పెడన పోలీస్ స్టేషన్ నందు వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

## కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగా జర్నలిస్టుల కొవ్వొత్తుల ప్రదర్శన




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 26**

కాశ్మీర్ ఉగ్రవాద దాడికి నిరసనగా ఏపీయూడబ్ల్యూజే ప్రకాశంజిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్టులు స్థానిక కార్పొరేషన్ కార్యాలయం నుండి చర్చి సెంటర్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పెహల్గాం లో పర్యాటకుల జరిగిన ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. భారతదేశం శాంతిని కాంక్షిస్తుందని.. కాని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అందుకు తగ్గ విధంగా బదిలిస్తుందని వారన్నారు. ఉగ్రవాదులు విచక్షణారహితంగా అమాయకులైన పర్యాటకులను చంపడం మానవత్వానికి తీరని మచ్చని వారు పేర్కొన్నారు. ప్రభుత్వాలు తీసుకునే ఏ నిర్ణయానికైనా జర్నలిస్టుల పూర్తి మద్దతు ఉంటుందని వారన్నారు. దాడి చేసిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. టెర్రరిస్టు దాడిలో చనిపోయిన మృతులకు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలుగుల సురేష్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి దాసరి కనకయ్య, ఐజేయూ సభ్యులు కే శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు బాషా ,కార్యవర్గ సభ్యులు హనీఫ్ ఖాన్, విజయ్, ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి, రాజా, విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ నాగేశ్వరరావు, గంగా న్యూస్ లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల కళ్ళు కప్పి బినామీ నిర్మాణాలు.

- పంచాయతీ నోటీసులకు లెక్కచేయని అక్రమ నిర్మాణదారులు.

**అరకులోయ పెన్ పవర్ 26:** అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ ఎండపల్లి వలస టీచర్స్ కాలనీలో అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ కట్టడాలకు అదుపు అడ్డ లేకుండా పోతోందని పలువురు గిరిజనులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు లేకున్నా నిర్మాణాలు జరుగుతున్నా రెవెన్యూ, పంచాయతీ అధికారులు కళ్ళకు గంతలు కట్టినట్టు వ్యవహరిస్తున్నారనీ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పద్మాపురం పంచాయతీ యండపల్లి వలస గ్రామం కెనరా బ్యాంక్ సమీపంలో అక్రమ బినామీ నిర్మాణం జోరుగా సాగుతున్నాయినీ. కాఫీ హౌస్ యజమాని ఓ గిరిజనుడిని అడ్డు పెట్టుకొని బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారనీ. బినామి దారుడు గ్రామం వేరైనా ఆస్థలం వేరేవారి పేరుపై ఉన్నా కాఫీ హౌస్ యజమాని దర్జాగా గెడ్డ పోరంబోకు భూమి కొంత కలుపుకొని నిర్మాణాలు చేయిస్తున్నాడనీ ఆరోపిస్తున్నారు. ఏజెన్సీలో 1/70 చట్టాలు తుంగలో తొక్కి బినామీ దారులతో నిర్మాణాలు చేపడుతున్నారనీ దీనిపై అధికారులకు పిర్యాదులు చేసిన పూర్తి స్థాయిలో పరిష్కారం చేయని పరిస్థితులు ఏర్పడుతున్నాయినీ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బినామీ పేరుతో ఎటువంటి అనుమతులు లేకున్నా నిర్మాణాలు చేస్తుంటే అధికారులు మౌనం వాయిస్తున్నారని గిరిజనులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశామని చేతులు దులుపుకుంటున్నారే తప్పా పూర్తి స్థాయిలో బినామీ నిర్మాణం నిలిపివేసే చర్యలు తీసుకోవడంలేదనీ



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ముడుపులు అందుతున్నాయానీ పల్లూరు ఆరోపిస్తున్నారు. తక్షణమే కెనరా బ్యాంక్ సమీపంలో కాఫీ హౌస్ యజమాని నిర్మాణం పై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని, నూతన నిర్మాణం పనులు నిలిపివేయాలని స్థానికరిజనులు డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల అల్లూరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని. పాడేరు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని, స్థానికులు రెవిన్యూ ఏజెన్సీ కోర్టు సైతం ఆశ్రయిస్తామని ప్రజా సంఘాల నాయకులు, గిరిజనులు హెచ్చరిస్తున్నారు. దీనిపై అరకులోయ తహసీల్దారు ప్రసాద్ కు వివరణ కోరగా తక్షణమే నిలిపి వేస్తానని వివరణ ఇచ్చారు. పద్మాపురం రెవెన్యూ అధికారి వెంకటేష్ కు బినామీ నిర్మాణాల సంబంధిత పత్రాలు తనిఖీ వేయాలంటూ ఆదేశాలు జారీచేశారు...పద్నాపురం పంచాయతీ అధికారికి వివరణ కోరగా ఎటువంటి అనుమతులు లేవని, పనులు నిలిపి వేయాలంటూ మూడు సార్లు నోటీసులు జారీ చేయడం జరిగిందని, తదుపరి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..

- ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి.





**కుమ్మలక్ష్మీపురం.ఏప్రిల్ 25 పెన్ పవర్.** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం నాడు క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలను ఆమె కు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే ప్రతి సమస్యలను పరిశీలించి తనే స్వయంగా చొరవ తీసుకొని ప్రతి సమస్యను గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు.విప్లవ కుమార్, సత్యంనాయుడు, మరియు తదితరులు ఉన్నారు.

## రేషన్ సరుకులు ఖచ్చితమైన కొలతలతో పంపిణీ చేయాలి

- తహసిల్దార్ టి.రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ టి.రామకృష్ణ సేల్స్ మాన్లు,ఎండియు ఆపరేటర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.రేషన్ కార్డు ఈకేవైసీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జీకే వీధి-2,పెదవలస, దుప్పుల వాడలో ఈ కేవైసీలు ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని సూచించారు. అలాగే కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేసేటప్పుడు ఖచ్చితమైన కొలతలతో పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహాదేవ్, సేల్స్ మన్లు, ఎండియు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు.




**అరకులోయ పెన్ పవర్ 26:**ట్రైబల్ ఫ్యామిలీ హెల్పర్ సొసైటీ ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలన అవగాహన ర్యాలీ.గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు. గంజాయి వద్దు భవిష్యత్తు ముద్దు అని లోతేరు గ్రామపంచాయతీ శనివారం వారపు సంతలో ట్రైబల్ ఫ్యామిలీ హెల్పర్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ శనివారం వరకు సంత ప్రాంతంలో గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు. గంజాయి వద్దు భవిష్యత్ ముద్దు అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి యూవతకు అవగాహన ర్యాలీ కార్యక్రమం ద్వారా ట్రైబల్ ఫ్యామిలీ వెల్పర్ సొసైటీవారు ఏర్పాటు చేసిన గంజాయి నిర్మూలన అవగాహన సదస్సులో ప్రతి యువత చెడుక్రియలు లోను కాకుండా తమ భవిష్యత్తు కొరకు మంచి ఆలోచన కలిగి మత్తు పదార్థాలు సేవించకుండా భవిష్యత్ కార్యాచరణాన్ని రూపొందించుకోవాలని ప్రతి గ్రామములో చదువుకున్న యువత ప్రస్తుత పరిస్థితులను అవగాహనపరుకొని తమ జీవితాల కొరకు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకొని ఐటిడిఎ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లు పొంది తల్లిదండ్రుల కష్టానికి ఫలితం చూపించాలని వారు విజ్ఞప్తి చేశారు. మన పెద్దలు చెప్పిన మాట ప్రకారం నేటి బాలలు రేపటి పౌరులుగా తయారై బాధ్యత కలిగిన యువతగా ఉండాలని గ్రామంలో మూఢనమ్మకాలు పై గ్రామ స్థాయిలో అవగాహన పరుస్తూ ముందుకు నడవాలని ట్రైబల్ ఫ్యామిలీ హెల్పర్ సొసైటీ వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఫ్యామిలీ హెల్పర్ సొసైటీ టీం, గిరిజనులు యువత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం లోనే కార్యకర్తకి గుర్తింపు పెరుగుతుంది తెలుగు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు

**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 26:**కార్యకర్తలుకీ తెలుగు దేశం లోనే మంచి గుర్తింపు లభిస్తుంది అని తెలుగు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు గారు అన్నారు లక్ష్మి దేవి పేట లో సభ్యత్వం కార్డ్స్ పంపినో పాల్గొని కార్డు ఉపయోగాలు చెప్పి కార్యకర్తకి అందించారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ





**గాజువాక: గాజువాక: పెన్ పవర్, ఏప్రిల్ 26:**జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భారీ అన్న ప్రసాదం ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటేనని అన్నారు. వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి విదర్శనం ఉంటుందని అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. రేపు అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి ప్రత్యేక హోమం అభిషేకాలు ఈ కార్యక్రమంలో భక్తులెల్లరు పాల్గొని పునీతులు కావలసిందిగా కోరడమైనది.ఈ యొక్క కార్యక్రమంలో పెంటకోట రాజు, ఓల్లేటి నూకరాజు,జి. కళిప్రసాద్,రత్నకుమారి,జి.సురేష్,కమల,జి.దేవి,చిరంజీవి,రంజిత్ సింగ్,బాబిత,శరగడం సావిత్రమ్మ,నాగమణి, కొవిరి జానకి,బొబ్బిలి స్వాతి,లక్ష్మమ్మ, చిట్టెమ,మంగమ్మ, సరస్వతి, జ్యోతి, హిమజ, వరలక్ష్మి,లత,గౌరీ,రామ,కుమారి , పండూరి అరుణ, కె. భవాని,ఏం.ఈశ్వరమ్మ చిన్నమ్మలు, చాముండేశ్వరి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జోరంగి ప్రసాదుకు నివాళి అర్పించిన వైస్ ఎంపీపీ ఎంపీటీసీ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ సిరిబాల గ్రామంలో స్థానిక ఎంపీటీసీ జోరంగి సరస్వతి యొక్క భర్త జోరంగి ప్రసాద్ యొక్క జ్ఞాపకార్థ కూడికను నిర్వహించారు. ఈ జ్ఞాపకార్థ కూడికలో పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులు పాల్గొని ఆయనతో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన పద్మావతి



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఏప్రిల్ 26 ) :**నర్సీపట్నం మున్సిపాలిటీ, 26వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న డ్రైనేజ్ కాలువకు పద్మావతి ప్రత్యేక చొరవతో రూ.26 లక్షల నిధులను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంజూరు చేయించారు. ఇటీవల ఈ కాలువ అభివృద్ధి పనులకు అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. శనివారం కౌన్సిలర్ పద్మావతి ఈ పనులను స్వయంగా పరిశీలించారు. పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు కోరారు. అవసరమైన పలు సూచనలు చేశారు. కాలువ పనులు ప్రజలకు ఉపయుక్తంగా, శాశ్వత పరిష్కారంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ఘనంగా శ్రీ షిర్డీ సాయి ఆలయ 17 వ వార్షికోత్సవం

భారీ అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న భక్తులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్ 26:** శ్రీ శిరిడి సాయి ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకలు ఆరిలోవ బాలాజీ నగర్ లో ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమానికి సమీప ప్రాంతంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు.11వ వార్డ్ అధ్యక్షులుముగడ రాజారావు. మరియు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారుద

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన ఎమ్మెల్యే



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 26 :**చోడవరం నియోజకవర్గంలో నైపుణ్యం కలిగిన యువతకు అవకాశాలు కల్పించడమే అభివృద్ధి దిశగా తీసుకునే ముఖ్యమైన అడుగు. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు పర్యవేక్షణలో చోడవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో(కాలేజీ గ్రౌండు లో ) నిర్వహించిన మెగా జాబ్ మేళాకు. దాదాపు 30ం ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి ఈ కార్యక్రమానికి యువత నుండి విశేష స్పందన లభించింది.

సుమారు ఇంటర్వ్యూకి 999 మంది రాగ,సెలెక్ట్ ఐ జాయినింగ్ లెటర్ తీసుకున్న వాళ్ళు 285 మంది.

ఇలాంటి కార్యక్రమాలు నిరుద్యోగుల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతున్నాయి అని . ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు అన్నారు.ఈ జాబ్ మేళా లో ఎమ్మెల్యే తో పాటు తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గునూరు మల్లునాయుడు ,గునూరు పెద్దబాబు ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డెడ నాగ గంగాధర్ , ఎం.పి.డి.ఓ. మరియు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు. యువత నైపుణ్యాభివృద్ధికి, ఉద్యోగ అవకాశాల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది ప్రతిబింబం అని నిరుద్యోగులు వ్యక్త పరిచారు.

## ప్రైవేటు బస్సు బోల్తా.. ప్రయాణికులకు స్వల్ప గాయాలు

**నరసరావుపేట: పెన్ పవర్:** నరసరావుపేట శివారు శాంతి నగర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి చీరాల వెళుతుండగా జరిగిన ప్రమాదం జరిగింది. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, నరసరావుపేట డిఎస్పీ , నాగేశ్వరరావు,ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## బ్యాన్ కీరవాణి....

**హైదరాబాద్, ఏప్రిల్ 26, పెన్ పవర్:**గత కొద్దిరోజుల నుండి ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి పై పలు ఆరోపణలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంతో బిజీ గా గడుపుతున్న ఆయన, ఈటీవీ షో లో 24 సీజన్స్ ని పూర్తి చేసుకున్న 'పాడుతా తీయగా' సింగింగ్ షోలో న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నాడు. ఈ షో ద్వారా రీసెంట్ గానే ఎలిమినేట్ అయినా ప్రవస్తి కీరవాణి, చంద్రబోస్ , సునీత వంటి వారిపై తీవ్రంగా విరుచుకుపడిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ వ్యవహారం పై కీరవాణి ఇప్పటి వరకు ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. దశాబ్దాల నుండి ఇండస్ట్రీ లో ఉంటున్న కీరవాణి పై ఇప్పటి వరకు ఇలాంటి సంచలన ఆరోపణలు ఎవ్వరూ చెయ్యలేదు. ఆ అంశంపై కీరవాణి కి సపోర్ట్ చేసే వాళ్ళు కొంత మంది ఉంటే, వ్యతిరేకించే వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు.కానీ కీరవాణి ఒక సింగింగ్ షోలో క్రిస్టియన్ మతాన్ని పొగుడుతూ హిందూ మరియు ఇతర మతాలను అగౌరవపరిచాడు అంటూ కొన్ని హిందూ సంఘాలకు చెందిన ప్రముఖులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంతకు ఆయన ఏమన్నాడంటే 'నేను అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాను. కానీ క్రిస్టియన్ మతం అంటే కొంచెం ఎక్కువ ఇష్టం. ఎందుకంటే కేవలం ఈ మతం లో మాత్రమే క్షమించే తత్త్వం ఉంటుంది. మిగతా మతాల్లో అది కనపడదు' అంటూ చెప్పుకొచ్చాడు. దీనిపై నెటిజెన్స్ మామూలు రేంజ్ లో ఫైర్ కాలేదు. ముఖ్యంగా హిందూ మతానికి సంబంధించిన వారు అయితే కీరవాణి ని ఏకిపారేస్తున్నారు. ఇతని సినిమాలు బ్యాన్ చేయాలి అంటూ ట్వీట్స్ వేస్తున్నారు. ఒక గురువును కీరవాణి ని ఉద్దేశిస్తూ మాట్లాడిన కొన్ని మాటలు ఇప్పుడు సోషల్ మీడియా లో సంచలనంగా మారాయి. ఇంతకు అతను ఏమి మాట్లాడాడో క్రింది వీడియో లో చూడండి.ఇక కీరవాణి ప్రస్తుతం చేస్తున్న సినిమాల విషయానికి వస్తే మెగాస్టార్ చిరంజీవి తో 'విశ్వంభర' చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. రీసెంట్ గానే 'రామ రామ' అనే పాట కూడా విడుదలై మంచి రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. అదే విధంగా పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు' చిత్రానికి కూడా ఆయన సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే రెండు పాటలు విడుదలై ఆడియన్స్ నుండి మంచి రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. ఈ రెండు కాకుండా ప్రస్తుతం పాన్ వరల్డ్ చిత్రం మహేష్ బాబు, రాజమౌళి చిత్రానికి కూడా ఈయనే సంగీత దర్శకుడు.

## దానం కారులో ఖర్చీఫ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, పెన్ పవర్:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీకి దూరం అయ్యేటట్లే కనిపిస్తున్నారు. ఆయన చేస్తున్నవ్యాఖ్యలు, చేస్తున్న పనులు మళ్లీ బీఆర్ఎస్ కు దగ్గరయ్యేందుకేనన్నది స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే తరచూ ఆయన చేస్తున్న కామెంట్స్ అధికార పార్టీకి వ్యతిరేకంగా, తాను ఎన్నికై బయటకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. ఈ సౌండ్ విన్న వారికి ఎవరికైనా దానం నాగేందర్ ఖచ్చితంగా తిరిగి కారు ఎక్కేందుకేనన్నది చిన్న పిల్లాడికి కూడా అర్థమవతుంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ నియోజకవర్గంలో గెలిచిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ కు అనుకూలంగా మారారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మొదటి నుంచి అంతే... అంతటితో ఆగకుండా సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కూడా 2024లో పోటీ చేసిన దానంనాగేందర్ ఓటమి పాలయ్యారు. అయితే గత కొంతకాలంగా అధికార పార్టీ నిర్ణయాలను బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. హైడ్రా కూల్చివేతలను ఆపేయాలనంటూ ఆయన హుకుం జారీ చేశారు. హైడ్రా వల్ల ప్రభుత్వ ప్రతిష్ట మరింత దిగజారి పోతుందని కూడా అన్నారు. అంతటితో ఆగకుండా దానం నాగేందర్ తన నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం కూడా చేశారు. దానం నాగేందర్ మూసీ నది ప్రక్షాళన జరగాలంటూనే అదే సమయంలో పేదల ఇళ్లను కూల్చితే తాను ఒప్పుకోనని తెగేసి చెబుతున్నారు. దానం నాగేందర్ కు మంత్రి పదవి వస్తుందని భావించినా అది సాధ్యంకాలేదు. దీంతో నాగేందర్ ఫ్రస్టేషన్ కు లోనవుతున్నట్లు కనిపిస్తుంది. తేలని నిర్ణయం తాజా వ్యాఖ్యలతో... ఇక మరో అడుగు ముందుకు వేసి హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వివాదంలో నోటీసులు అందుకున్న ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు కూడా అండగా నిలిచారు. స్మితా సబర్వాల్ రీట్వీట్ చేసిన విషయాల్లో తప్పేమీ లేదని అనడంతో దానం నాగేందర్ నేరుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగానే వ్యాఖ్యానించినట్లు స్పష్టమవుతుంది. స్మితా సబర్వాల్ కాంగ్రెస్ ను ఉద్దేశించి ఏమీ అనలేదని దానం నాగేందర్ వెనకేసుకొచ్చారు. మరొక వైపు ఈనెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతమవుతుందని కూడా దానం నాగేందర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఈ సభకు భారీ సంఖ్యలో జనం హాజరవుతారన్న ఆయన కేసీఆర్ ను చూసేందుకు, ఆయన మాటలను వినేందుకు ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అని కారులో కర్చీఫ్ వేసినట్లయింది.

## అమల్లోకి హెచ్ఎండీఏ బిల్డ్ నౌ సేవలు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 పెన్ పవర్:** భవన నిర్మాణలు, లేఔట్ల అనుమతుల మంజూరు విషయంలో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త సంస్కరణలు తీసుకువచ్చింది. వేగంగా, సులభంగా అనుమతులు పొందేలా 'బిల్డ్ నౌ' అప్లికేషన్ సేవలను ప్రవేశపెట్టింది. మొదట్లో జీహెచ్ఎంసీ పరిధిలోనే ఈ సేవలు అందబాటులో ఉండగా%ౌ% తాజాగా హెచ్ఎండీఏ పరిధిలోనూ ఈ సేవలు ప్రారంభమయ్యాయి.టీజీ – బీపాస్ ద్వారా భవన నిర్మాణాలు, లేఔట్లకు అనుమతులు వచ్చేవి. అయితే ఇందులో ఇబ్బందులకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టడంతో పాటు అత్యంత వేగంగా అనుమతులు ఇచ్చేలా తెలంగాణ ప్రభుత్వం 'బిల్డ్ నౌ' వ్యవస్థను తీసుకువచ్చింది. తొలుత ఈ విధానాన్ని జీహెచ్ఎంసీ పరిధిలో అమలు చేయగా.. సత్ఫలితాలు వచ్చాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఈ అప్లికేషన్ ప్రత్యేకతలు, వివరాలెంటో ఇక్కడ తెలుసుకోండి%ౌ.

'బిల్డ్ నౌ' అప్లికేషన్ సేవలు – ముఖ్యమైన అంశాలు: రాష్ట్రంలో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 'బిల్డ్ నౌ' అనే అప్లికేషన్ తీసుకువచ్చింది.ఈ అధునాతన అప్లికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఈ సేవలను జీహెచ్ఎంసీ పరిధిలో అమలు చేశారు. దీని ద్వారానే దరఖాస్తులను స్వీకరించి భవన నిర్మాణ అనుమతులను మంజూరు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆటోమేషన్ వంటి సాంకేతికతను ఉపయోగిస్తారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేయడమే 'బిల్డ్ నౌ' సేవల ముఖ్య ఉద్దేశ్యం.

ప్రస్తుతం %ఎవీణూ% పరిధిలోనూ ఈ అప్లికేషన్ ద్వారానే అనుమతులు మంజూరు చేసేలా ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల్లోనూ ఈ సేవలు అమలు చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఈ అప్లికేషన్ ద్వారా వేగంగా ప్రాసెస్ పూర్తవుతుంది. అనుమతి ప్రక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ ఫేస్ అని అధికారులు చెబుతున్నారు.గతంలో భవన నిర్మాణ అనుమతులు వారం నుంచి నెలరోజుల్లో వచ్చేవి. అయితే ఈ అప్లికేషన్ ద్వారా అత్యంత వేగంగా%ౌ% నిమిషాల వ్యవధిలోనే ఔట్ పుట్ ఉంటుంది.

# దువ్వాడ కొంపముంచిన అడల్టరీ

**విజయనగరం, ఏప్రిల్ 26, పెన్ పవర్:**
ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ రాజకీయ జీవితం డోలాయమానంలో పడింది. ఆయన రాజకీయ జీవితానికి ఫుల్ స్టాప్ పడేలా ఉంది. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి దువ్వాడ శ్రీనివాస్ ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. వ్యక్తిగత కారణాలతో తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఎమ్మెల్సీ దువ్వాడ చెబుతున్నారు. అయితే పార్టీ క్రమశిక్షణ అతిక్రమించినందుకే వేటు వేసినట్లు హైకమాండ్ ప్రకటించింది. అదే సమయంలో మంత్రి లోకేష్ ను పొగడడం వల్లే దువ్వాడ శ్రీనివాసును సస్పెండ్ చేశారని టిడిపి, జనసేన సోషల్ మీడియాలో హోరెత్తిస్తున్నాయి. ఇంకోవైపు వైసీపీ సోషల్ మీడియాలో మాత్రం దువ్వాడను ఏనాడో సస్పెండ్ చేయాల్సిందేనన్న పోస్టులు కనిపిస్తున్నాయి.అయితే రకరకాల విశ్లేషణలు ఉన్నాయి కానీ.. అసలు దువ్వాడను ఎందుకు సస్పెండ్ చేశారు అన్నది స్పష్టత లేకుండా పోతోంది. వాస్తవానికి దువ్వాడపై ఎప్పుడో సస్పెన్షన్ విధించాల్సి ఉన్న.. ఆయన వైఖరి మారుతుందేమోనన్న ఆలోచనతో ఇన్నాళ్లు హై కమాండ్ వేచి చూసినట్లు తెలుస్తోంది. రోజురోజుకు ఆయన పరిస్థితిపై విమర్శలు ఎక్కువ అవుతుండడంతో చివరికి వేటు వేశారని తెలుస్తోంది. భార్య పిల్లలతో తగాదా పెట్టుకున్నారు దువ్వాడ శ్రీనివాస్. ప్రేయసి మాధురితో కలిసి చట్టా పట్టాలు వేసుకుని తిరుగుతున్నారు. రోజురోజుకు వారు స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో రచ్చకెక్కుతున్నారు. మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు.

అది పార్టీకి చెడ్డ పేరుగా మారుతోంది. వాస్తవానికి కుటుంబ వివాదం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో టెక్కలి ఇన్చార్జి పోస్టు నుంచి దువ్వాడ శ్రీనివాసును తొలగించారు. అయితే అది పనిష్మెంట్ గా భావించలేదు దువ్వాడ. మళ్లీ ఎన్నికల నాటికి తనకే టికెట్ అన్న ధీమా ఆయనది. అందుకే కొంచెం విపరీతంగా ప్రవర్తించారు. అందుకే హై కమాండ్ తోక కత్తిరించినట్లు వైసిపి వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు టెక్కలి నియోజకవర్గంలో సైతం దువ్వెల మాధురి తల దూర్చుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జిగా పేరాడ తిలక్ ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో తిలక్కు శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేశారు. దువ్వాడ శ్రీనివాస్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేశారు. కానీ ఇద్దరూ ఓడిపోయారు. టెక్కలి ఇన్చార్జిగా దువ్వాడ శ్రీనివాసును తప్పించారు. పేరాడ తిలక్ కు ఆ బాధ్యతలు అప్పగించారు. కానీ ఇటీవల మాధురి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. పుష్ప డైలాగును గుర్తుచేసేలా..' దమ్ముంటే తెచ్చుకోరా టిక్కెట్టు.. తెచ్చుకుంటే వదిలేస్తే పోస్టింగు' అల్టో పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో

చర్చకు దారితీసింది. దీనిపై టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ తిలక్ తో పాటు చాలామంది వైసీపీ నేతలు హై కమాండ్కు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీనిపైనే హై కమాండ్ సీరియస్ గా స్పందించి చర్యలు తీసుకున్నట్లు సమాచారం.మరోవైపు అడల్టరీ పేరుతో దువ్వాడ శ్రీనివాస్ జంట చేస్తున్న హడావిడి అంతా ఇంతా కాదు. సోషల్ మీడియాతో పాటు మీడియా ఛానళ్లకు వారు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. అయితే ఇవి మహిళల విషయంలో ఇబ్బందికరంగా ఉన్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నేతలు జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వారి ప్రవర్తనతో పార్టీకి చెడ్డ పేరు వస్తోందని.. ముఖ్యంగా మహిళలు యావగించుకుంటున్నారని.. చర్యలు తీసుకోకపోవడంతో హై కమాండ్ తీరును ఎక్కువమంది తప్పు పడుతున్నారని ఫిర్యాదు చేశారు. అందుకే అధినేత జగన్మోహన్ రెడ్డి చర్యలకు ఆదేశించినట్లు ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# భారత్ సమ్మిట్‌లో ఇండియా మ్యాప్‌ని అలా?

## రేవంత్ సర్కారు కొత్త తలనొప్పి



**హైదరాబాద్, ఏప్రిల్ 26,పెన్ పవర్:**జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్‌లో జరిగిన మారణహోమంపై దేశమంతా రగిలిపోతున్న వేళ.. తెలంగాణ కాంగ్రెస్ మరో వివాదంలో చిక్కుకుంది. 'గ్లోబల్ జస్టిస్ అందించడమే ప్రధాన లక్ష్యం' అనే ఇతివృత్తంతో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏప్రిల్ 25 నుంచి ఏప్రిల్ 26 వరకు "భారత్ సమ్మిట్ 2025" నిర్వహిస్తుండగా.. సుమారు 100 దేశాల నుంచి 450 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమ్మిట్?లో.. ఏర్పాటు చేసిన భారతదేశ చిత్ర పటం తప్పుగా ఉండటం ఇప్పుడు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. భారత సమ్మిట్‌లో పాల్గొన్న ఫొటోలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేయగా.. ఈ వివాదం చెలరేగింది. రాజగోపాల్ రెడ్డి ఫొటోల్లో దూరంగా ఓ ఇండియా చిత్రం కనిపిస్తుండగా.. అందులో జమ్మూ కాశ్మీర్‌ను పూర్తిగా ముద్రించనట్టుగా కనిపిస్తోంది. దీంతో.. ఒక్కసారిగా వివాదం చెలరేగింది. బీజేపీ నేతలే కాకుండా చాలా మంది నెటిజన్లు.. ఈ విషయంపై తీవ్ర స్థాయిలో విమర్శలతో విరుచుకుపడ్డారు. ఈ పరిణామంతో కాసేపటికే ఆ పోస్ట్‌ని రాజగోపాల్ రెడ్డి డిలీట్ చేశారు.అయినప్పటికీ.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోస్ట్ చేసిన ఫొటోలను స్క్రీన్ షాట్ తీసిన.. బీజేపీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ రచ్చ చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ దేశద్రోహి, ప్రజావ్యతిరేక స్వభావాన్ని బహిర్గతం చేసే ఓ క్లాసిక్ ఉదాహరణ అని బీజేపీ నేతలు ఆరోపిస్తూ.. పోస్టులు పెడుతున్నారు. ఈ మేరకు బీజేపీ తెలంగాణ అఫీషియల్ ఖాతాలో స్క్రీన్ షాట్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు పోస్టు చేశారు. తెలంగాణ ప్రజల పన్నుల నుంచి వచ్చిన ప్రభుత్వ నిధులను వినియోగిస్తూ.. కేవలం కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రమే ఆహ్వానితులుగా సమ్మిట్‌ను నిర్వహించారని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ నిర్లక్ష్యం మాత్రమే కాదు, ఇది దేశ ద్రోహం అని బీజేపీ తెలంగాణ అభివర్ణించారు.కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యాప్‌లో లద్దాఖ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ ను ఉద్దేశపూర్వకంగా తొలగించారని బీజేపీ తెలంగాణ మండిపడింది. ఇది ప్రపంచానికి చాలా ప్రమాదకరమైన, నీచమైన సందేశాన్ని పంపుతోందని నిప్పులు చెరిగింది. అంటే ఇవి ఇకపై భారత్‌లో భాగం కావని వారి ఉద్దేశమంటూ విమర్శించింది. ప్రజల పన్ను డబ్బులతో నిర్వహించిన ఈ కార్యక్రమం మన జవాన్ల త్యాగాలను అవమానించడం మాత్రమే కాకుండా, భారత దేశ సార్వభౌమాధికారాన్ని నేరుగా దెబ్బతీయడంగా బీజేపీ తెలంగాణ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అన్ని రెడ్ లైన్స్ దాటి పోయిందని.. ఇది దేశద్రోహ చర్య అని స్పష్టంగా కనిపిస్తోందని బీజేపీ తెలంగాణ దుయ్యబట్టింది.కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గత ఏడాది డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లోనూ ఇదే తరహా వివాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో భారత దేశ పటాన్ని కశ్మీర్, లేహ్ లేకుండా ముద్రించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. బీజేపీ నాయకులు అప్పట్లో కాంగ్రెస్ పార్టీ కావాలనే దేశానికి వెన్నుపోటు పొడుస్తోందని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పుడు తాజాగా చోటుచేసుకున్న ఈ ఘటన కూడా అదే తరహా దేశద్రోహ చర్య అని బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించి వివరణ ఇవ్వాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ వ్యవహారం రానున్న రోజుల్లో రాజకీయంగా ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి.

# టార్గెట్ స్లీపర్ సెల్స్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, పెన్ పవర్:**
2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. పుల్వామా 2019 తర్వాత జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటి. ఈ దాడి తర్వాత, కర్ణాటక సర్కార్ అప్రమత్తమైంది. ముఖ్యంగా బెంగళూరులో భద్రతను పటిష్టం చేసుకునేందుకు వేగంగా చర్యలు చేపట్టింది.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ పౌరులకు అన్ని వీసాలు రద్దు చేసింది కేంద్రం. పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీచేశారు. మెడికల్ వీసాలకు మాత్రం ఏప్రిల్ 29 వరకు అనుమతి ఇచ్చారు. భారత పౌరులు పాకిస్తాన్ వెళ్లరాదని కేంద్రం సూచించింది. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, పాకిస్థానీయులను వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ నుండి అక్రమ వలసదారులను, స్లీపర్ సెల్స్‌ను వెతికే పనిలో పడ్డారు కర్ణాటక పోలీసులు.సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తానీ జాతీయులు భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించాలన్న కేంద్రం ఆదేశాలను అనుసరించి, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని వారిని గుర్తించి బహిష్కరించడంలో కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలుగా జాగ్రత్త తీసుకుంటుందని కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర స్పష్టం చేశారు. అక్రమ నివాసితులపై ఉచ్చు బిగించడంతోపాటు.. సరైన డాక్యుమెంటేషన్ లేని పాకిస్తాన్ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పరమేశ్వర తెలిపారు. "కేంద్ర నిఘా సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, కర్ణాటకలో, ముఖ్యంగా బెంగళూరులో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి, అదుపులోకి తీసుకుని, బహిష్కరణ కోసం వారిని హైకమిషన్‌కు అప్పగిస్తామని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి, కర్ణాటక రాష్ట్ర పోలీసులు లాడ్జీలు, అతిథి గృహాలు, ఇతర స్థావరాల్లో ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. స్లీపర్–సెల్ కార్యకలాపాల గురించి ఏదైనా సమాచారం అందిన వెంటనే చర్య తీసుకోవడానికి నగరవ్యాప్తంగా స్థానిక పోలీసు స్టేషన్లలో %జదీ×, ×దీ% అధికారులను మోహరించారు.బెంగళూరులో పాకిస్తానీయులు ఉన్నారంటూ ఇటీవలి శాసనసభ సమావేశంలో పరమేశ్వర తెలిపారు. కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 137 మంది అక్రమ వలసదారులను గుర్తించి అరెస్టు చేసిందని, వారిలో 25 మంది పాకిస్తానీ జాతీయులు అని వెల్లడించారు. ఇందులో 84మందిని బెంగళూరు నగరంలోనే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పాకిస్తాన్ నుండి వచ్చి సరియైన పత్రాలు లేని నివాసితులకు బెంగళూరు మహానగరం ప్రాథమిక కేంద్రంగా మారిందన్నారు.2024 చివరలో, ఇంటెలిజెన్స్ బ్యూరో సూచన ప్రకారం బెంగళూరు శివార్లలోని జిగాని పారిశ్రామిక బెల్ట్‌లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో నకిలీ పత్రాలతో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ఒక పాకిస్తానీ జాతీయుడు, మరో ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశారు. వారికి నకిలీ పాస్‌పోర్ట్‌లు, గుర్తింపు తారుమారుకి దోహదపడే పెద్ద రహస్య నెట్‌వర్క్‌తో సంబంధాలున్నాయని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఇటువంటి స్లీపర్ సెల్స్ నెలలు, సంవత్సరాలు సైలెంట్‌గా ఉంటారని, పెద్ద టాస్క్‌లో భాగం అయ్యేవరకు నగరంలోని సాధారణ జనంతో కలిసిపోతారని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నారు. స్లీపర్ సెల్స్‌పై ఫుల్ ఫోకస్ పెట్టిన బెంగళూరు పోలీసులు.. ఎలాంటి కమ్యునల్ హింసకు తావు లేకుండా%ౌ%. వారి అంతు తేల్చగలరా అన్నది మున్ముందు తేలనుంది.

# కరోనా నుంచి కోలుకోని మెట్రో...

**హైదరాబాద్, ఏప్రిల్ 26,పెన్ పవర్:**
హైదరాబాద్ నగర ప్రజల నుంచి విశేషమైన ఆదరణ పొందినప్పటికీ.. మెట్రో రైల్ ఆర్థికంగా కుదేలవ్వడానికి అనేక కారణాలు ఉన్నాయి. 2020–21 మధ్య ప్రపంచాన్ని వణికించిన కోవిడ్–19 మహమ్మారి సమయంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా దాదాపు ఒక సంవత్సరం పాటు మెట్రో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆ సమయంలో ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా స్తంభించడంతో ఆదాయం భారీగా పడిపోయింది.మరోవైపు.. మెట్రో ప్రాజెక్ట్ కోసం తీసుకున్న భారీ రుణాల చెల్లింపుల భారం సంస్థపై తీవ్రంగా ఉంది. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలకు అధిక వడ్డీలు చెల్లించాల్సి

రావడంతో ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ప్రయాణికుల సంఖ్య కోవిడ్ ముందు స్థాయికి చేరుకోవడానికి దాదాపు రెండేళ్లు పట్టడం కూడా నష్టాలకు ఒక ప్రధాన కారణం. ఈ అంశాలన్నీ కలిసి మెట్రోకు రూ. 4,828.55 కోట్ల నష్టం వాటిల్లిందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. గతేడాది మెట్రో తన కొన్ని ఆస్తులను తాకట్టు పెట్టడం ద్వారా కొంతమేరకు ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించింది.టికెట్ల విక్రయం.. ప్రకటనల ద్వారా మెట్రో సుమారు రూ.1400 కోట్ల ఆదాయం పొందినప్పటికీ.. చెల్లించాల్సిన అధిక వడ్డీలు ఈ ఆదాయాన్ని మించిపోతున్నాయి. దీంతో మెట్రో నిరంతరం భారీ నష్టాల్లో కూరుకుపోతోంది. భవిష్యత్తులో

ఈ ఆర్థిక సంక్షోభం నుంచి హైదరాబాద్ మెట్రో ఎలా బయటపడుతుందో చూడాల్సి ఉంది. ప్రభుత్వం లేదా ఎల్ అండ్ టీ సంస్థ నుంచి ఎలాంటి సహాయం అందుతుందో వేచి చూడాలి. ఈ నేపథ్యంలోనే.. మెట్రో టికెట్ ధరలు పెంచనున్నారన్న వార్తలు వైరల్ అవుతుండగా.. అలా అయినా నష్టాలను కొంతమేర పూడ్చొచ్చన్న ఆలోచన చేస్తున్నట్టుగా సమాచారం.

# సండేనే డబుల్ ధమాకా: ఇకపై శనివారం ఒకటే ఐపీఎల్ మ్యాచ్.. కారణం ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో వీకెండ్ వచ్చిందంటే క్రికెట్ ఫ్యాన్స్ కు డబుల్ ధమాకా ఖాయం. శనివారం, ఆదివారం రెండు మ్యాచ్ లు జరగడమే ఇందుకు కారణం. రెండు రోజులు మొత్తం నాలుగు మ్యాచ్ లు అభిమానులకు మంచి కిక్ ఇస్తాయి. ఈ రెండు రోజులు డబుల్ హెడ్డర్ ఉండడంతో అభిమానులు తెగ ఎంజాయ్ చేస్తారు. అయితే క్రికెట్ అభిమానులకు ఇక నుంచి చిన్న షాక్. ప్రస్తుత సీజన్ లో ఇకపై శనివారం ఒకటే మ్యాచ్ జరగనుంది. గత మూడు వారాలుగా రెండు మ్యాచ్ లు చూస్తూ ఎంజాయ్ చేసిన ఫ్యాన్స్ కు ఇది ఒకరకంగా బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. ఆటగాళ్లు అలసిపోకుండా ఉండాలని.. టోర్నీ చివరి దశలో అన్ని జట్లకు రెస్ట్ అవసరమని భావిస్తూ ఐపీఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఆదివారం మాత్రమే ఎప్పటిలాగే రెండు మ్యాచ్ లు జరుగుతాయి. ఈ సీజన్ లో ఒక ఆదివారం మాత్రమే ఒక మ్యాచ్ నిర్వహించాల్సి వచ్చింది. అయితే దీనికి కారణం లేకపోలేదు. (ఏప్రిల్ 6) మధ్యాహ్నం కోల్?కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జయింట్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ శ్రీరామ నవమి పండుగ కారణంగా పోస్ట్ పోన్ చేయాల్సి వచ్చింది. కోల్?కతాలో శ్రీరామ నవమి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించే అవకాశం ఉండటంతో.. అటు ఊరేగింపు వేడుకలకు.. ఇటు మ్యాచుకు బందోబస్తు ఇవ్వడం కష్టమని కోల్?కతా పోలీసులు ఐపీఎల్ మ్యాచుకు అనుమతి నిరాకరించారు. నేడు ఐపీఎల్ లో శనివారం (ఏప్రిల్ 26) కోల్ కతా నైట్ రైడర్స్ తో పంజాబ్ కింగ్స్ తలపడుతుంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కు కేకేఆర్ కు అత్యంత కీలకంగా మారింది. మరోవైపు పంజాబ్ ఈ మ్యాచ్ లో గెలిచి ప్లే ఆఫ్స్ రేస్ లో ముందుకెళ్లాలని భావిస్తుంది. రేపు ఆదివారం (ఏప్రిల్ 27) యధా విధిగా రెండు మ్యాచ్ లు జరుగుతాయి. మధ్యాహ్నం మ్యాచ్ లో లక్నో సూపర్ జయింట్స్ తో ముంబై ఇండియన్స్.. సాయంత్రం రాయల్ ఛాలెంజర్స్ తో ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడతాయి.

# టీమిండియాతో పాటు సౌతాఫ్రికా, శ్రీలంక.. ట్రై సిరీస్ లైవ్ స్ట్రీమింగ్, షెడ్యూల్ వివరాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మహిళా క్రికెటర్లు వరల్డ్ కప్ కు ముందు కొత్త సవాలుకు సిద్ధం కానున్నారు. శ్రీలంక గడ్డపై ట్రై సిరీస్ ఆడేందుకు రెడీ అయిపోయారు. భారత్, శ్రీలంక, సౌతాఫ్రికా ఈ ముక్కోణపు సిరీస్ ఆడనున్నాయి. ఆదివారం (ఏప్రిల్ 27) ఈ మెగా సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ లో భాగంగా మొత్తం 7 మ్యాచ్ లు జరుగుతాయి. అన్ని మ్యాచ్ లకు కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. మే 11 న జరగబోయే ఫైనల్ తో ఈ టోర్నీ ముగుస్తుంది. ఫైనల్‌కు ముందు అన్ని జట్లు నాలుగు మ్యాచ్ లు ఆడతాయి.
రౌండ్ రాబిన్ లీగ్ లో భాగంగా ఒక్కో జట్టు మిగిలిన జట్లతో రెండేసి మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. వన్డే ఫార్మాట్ లో జరగబోయే ఈ టోర్నీలో తొలి మ్యాచ్ లో శ్రీలంకతో ఇండియా ఆదివారం (ఏప్రిల్ 27) తలబడుతుంది. జట్టు విషయానికి వస్తే లెఫ్ట్ హ్యాండర్ స్పిన్నర్లు శుచి ఉపాధ్యాయ్, శ్రీ చరణిలకు అవకాశం దక్కింది. ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ కశ్వి గౌతమ్ తొలి సారి తొలిసారి జట్టులో స్థానం దక్కించుకుంది. యస్తిక భాటియా, స్నేహ్ రాణా కూడా తిరిగి జట్టులోకి వచ్చారు. శ్రీలంక జట్టుకు అనుభవజ్ఞురాలైన ఆల్ రౌండర్ చమరి అథపత్తు నాయకత్వం వహిస్తారు. సౌతాఫ్రికా జట్టుకు లారా వోల్వార్ట్ కెప్టెన్ గా చేస్తుంది.
శ్రీలంక మహిళల ట్రై-సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలకు జరుగుతాయి.

**మహిళల ట్రై-సిరీస్‌ను ఎక్కడ చూడాలంటే..?**

శ్రీలంక మహిళల ట్రై-సిరీస్‌లోని మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం ఫ్యాన్‌కోడ్ యాప్‌లో అందుబాటులో ఉంటుంది.

**ఇండియా, శ్రీలంక, సౌతాఫ్రికా స్క్వాడ్స్:**

**భారత జట్టు:**

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా, దీప్తి శర్మ, అమంజోత్ కౌర్, కష్వీ గౌతమ్, స్నేహ రాణా, అరుంధతి రెడ్డి, తేజల్, శ్రీ హసబ్నీలు

**దక్షిణాఫ్రికా జట్టు:**

లారా వోల్వార్ట్ (కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, నాడిన్ డి క్లెర్క్, అన్నరీ డెర్క్‌సెన్, లారా గూడాల్, సినాలో జాఫ్తా, అయాబొంగా ఖాకా, మసబాటా క్లాస్, సన్ లూస్, కరాబో మెసో, నోంకులులేకో మ్లాబా, షేష్నీ, ఎమ్ షన్గాన్, నోన్స్, ఎం షన్గాన్

**శ్రీలంక జట్టు:**

చమరి అతపత్తు (కెప్టెన్), విష్మి గుణరత్నే, హర్షిత సమరవిక్రమ, నీలాక్షి సిల్వా, కవిషా దిల్హరి, అనుష్క సంజీవని, హాసిని పెరీరా, పియుమి వత్సలా, మనుడి నానయక్కర, దేవ్మీ విహంగ, ఇనోకా రణవీర, ఇనోకా రణవీర, ఇనోకా రనవీర సెవ్వండి, మల్కి మదార, సుగండిక కుమారి, అచ్చిని కులసూర్య

**ట్రై-సిరీస్ షెడ్యూల్**

మొదటి వన్డే: శ్రీలంక , భారత్, ఆదివారం, ఏప్రిల్ 27
రెండో వన్డే : భారతదేశం,. దక్షిణాఫ్రికా, మంగళవారం, ఏప్రిల్ 29
మూడో వన్డే: శ్రీలంక , దక్షిణాఫ్రికా, శుక్రవారం, మే 02
నాలుగో వన్డే: శ్రీలంక , భారత్, ఆదివారం, మే 04
ఐదో వన్డే: దక్షిణాఫ్రికా , భారత్, బుధవారం, మే 07
ఆరో వన్డే: శ్రీలంక , దక్షిణాఫ్రికా, శుక్రవారం, మే 09
ఫైనల్: ఆదివారం, మే 11

# ఐసీసీ ఈవెంట్స్ కూడా వద్దు.. పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలపై బీసీసీఐకి గంగూలీ విజ్ఞప్తి




**హైదరాబాద్ పెన్ పవర్:** మంగళవారం (ఏప్రిల్ 22) పహల్గామ్ ఉగ్రవాద దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాకిస్తాన్‌తో ఎలాంటి సంబంధాలను అయినా వదులుకోవాలని భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ తెలిపారు. ప్రతి సంవత్సరం భారత గడ్డపై ఏదో ఒక ఉగ్రవాద కార్యకలాపాలు జరుగుతాయని.. ఇకపై ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేమని టీమిండియా మాజీ కెప్టెన్ అన్నారు. పాకిస్తాన్‌తో ఇండియా తన క్రికెట్ సంబంధాలన్నింటినీ తెంచుకోవాలని.. ఈ క్రమంలో ఐసీసీ, ఆసియా టోర్నమెంట్లలో కూడా పాక్ జట్టుతో మ్యాచ్ లు ఆడకూడదనే తన అభిప్రాయాన్ని బలంగా చెప్పుకొచ్చారు. గంగూలీ మాట్లాడుతూ "100 శాతం పాకిస్థాన్ తో ఇండియా అన్ని రకాల సంబంధాలను తెంచుకోవాలి. ఉగ్రవాదంపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవత్సరం ఇలాంటివి జరుగుతుండటంతో ఈ విషయాన్ని తమాషాగా తీసుకోకూడదు. ఉగ్రవాదాన్ని సహించేది లేదు". అని సౌరవ్ గంగూలీ విలేకరులతో అన్నారు. పహల్గాంలో ఉగ్రవాదుల నరమేధం తర్వాత.. బీసీసీఐ పాకిస్తాన్ తో ఇక నుంచి క్రికెట్ మ్యాచులు ఆడేది లేదని స్పష్టం చేసింది. తటస్థ వేదికలపైన కూడా పాక్ తో మ్యాచ్ లు ఆడేది లేదని.. ఖరాఖండీగా తేల్చి చెప్పింది. ఐసీసీ నిర్వహించే సిరీస్ ల విషయంలో ఆడాలా వద్దా అనేది.. భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా ఉంటుందని.. ప్రభుత్వం అనుమతి ఇస్తే అప్పుడు ఆలోచిస్తామని అంటోంది బీసీసీఐ. ఐసీసీ ఈవెంట్స్ లోనూ పాకిస్థాన్, ఇండియాను ఒకే గ్రూప్ లో ఉండకుండా చూడాలని ఐసీసీని బీసీసీఐ కోరింది. ఇండియా, పాక్ క్రికెట్ ఫీల్డ్‌లో తలపడితే చూడాలని ప్రపంచమంతా కోరుకుంటుంది. కానీ ఈ రెండు జట్ల మధ్య ఇకపై క్రికెట్ చూడడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తుంది. చివరిసారిగా 2012లో పాకిస్థాన్ భారత్ లో పర్యటించింది. 2008 లో భారత్ చివరిసారిగా పాకిస్థాన్ లో పర్యటిచింది. 2012 తర్వాత ఇరు జట్లు ఐసీసీ ట్రోఫీలో మాత్రమే తలబడుతున్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ లో జరగనుంది. ఈ పర్యటనకు పాక్ గడ్డపై భారత్ అడుగుపెట్టే అవకాశాలు కనిపించడం లేదు.

‘ఎగ్జిబిట్’ కోసం మెస్మరైజింగ్ మృనాల్ యొక్క మాయా లుక్స్!



# యానిమల్ బ్యూటీ అప్పుడే బోర్ కొట్టేసిందా..?

గ్రీన్ సీక్విన్స్‌లో అనన్య పాండే స్టన్స్



ఏడెనిమిది ఏళ్ల క్రితం మామ్, పోస్టర్ బోయ్స్ సినిమాలతో తెరంగేట్రం చేసింది బాలీవుడ్ భామ త్రిప్తి డిమ్రి. కెరీర్ లో తనకు వచ్చిన అవకాశాలు చేస్తూ వచ్చింది. ఐతే ఎప్పుడైతే యానిమల్ సినిమా వచ్చిందో ఆ సినిమాతో అమ్మడి ఫేట్ మారిపోయింది. అంతకుముందు త్రిప్తిని గుర్తు పట్టని వారు



కూడా త్రిప్తి కనిపిస్తే చాలు ఫోటోల కోసం ఎగబడుతున్నారు. యానిమల్ సినిమా ఇచ్చిన ఐడెంటిటీ అంతా ఇంతా కాదు అంటూ త్రిప్తి చాలా ఇంటర్వ్యూస్ లో చెప్పుకొచ్చింది. యానిమల్ క్రేజ్ తో త్రిప్తికి బాలీవుడ్ లో మరికొన్ని ఛాన్స్ లు వచ్చాయి. ఈ రెడేళ్లలో అమ్మడు హిందీలో నాలుగైదు సినిమాలు చేసింది. యానిమల్ సినిమాలో జోయా పాత్రలో త్రిప్తి ఆడియన్స్ ని మంత్రి ముగ్దుల్ని చేసింది. ఆ క్రేజ్ తో కొన్నేళ్ల పాటు బాలీవుడ్ లో తన హవా కొనసాగిస్తుందని అనుకున్నారు కానీ మూడు నాలుగు సినిమాలకే అమ్మడి పని అయిపోయింది. లాస్ట్ ఇయర్ త్రిప్తి బ్యాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా ఓ వాలా వీడియో, భూమ్ భూలియా 3 సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో కూడా త్రిప్తి గ్లామర్ ట్రీట్ తో అదరగొట్టింది. కానీ యానిమల్ లో వచ్చిన క్రేజ్ మాత్రం రాబట్టలేకపోయింది. ప్రస్తుతం అమ్మడు దఢక్ 2 తో పాటు మరో సినిమా చేస్తుంది. ఈ సినిమాల మీదే తన హెూప్స్ అన్నీ పెట్టుకుంది త్రిప్తి డిమ్రి. యానిమల్ టైం లో సౌత్ నుంచి ముఖ్యంగా టాలీవుడ్ నుంచి త్రిప్తికి ఆఫర్లు రావడం ఖాయమని అనుకున్నారు. ఒకటి రెండు సినిమాల్లో హీరోయిన్ గా డిస్కషన్స్ కూడా జరిగాయని టాక్. ఐతే త్రిప్తి తెలుగు ఎంట్రీ ఇవ్వకముందే మళ్లీ కెరీర్ డౌన్ ఫాల్ అవుతుంది. లాస్ట్ ఇయర్ 3 సినిమాల్లో నటించినా అమ్మడు ఎలాంటి ప్రభావం చూపించకపోయే సరికి త్రిప్తి అప్పుడే బోర్ కొట్టేసిందా అని అనుకుంటున్నారు. ఏది ఏమైనా అందాల భామకి మళ్లీ యానిమల్ లాంటి సినిమా పడితే మాత్రం తిరిగి ఫాంలోకి వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. త్రిప్తి టాలీవుడ్ ఎంట్రీ ఇస్తే మాత్రం అమ్మడికి ఇక్కడ మంచి పాపులారిటీ వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. ఆమధ్య విజయ్ దేవరకొండ సినిమాలో త్రిప్తి నటిస్తుందని మీడియాలో వార్తలు వచ్చాయి కానీ వాటిలో వాస్తవం లేదని తెలుస్తుంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com